www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 08 మంగళవారం, సెప్టెంబర్ 30, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## సరస్వతీ అలంకారంలో

# కనకదుర్గమ్మ

### అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబర్ 29 :** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలలో

మిగతా2లో...

## ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం

### - ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 :** బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ

మిగతా2లో...






## మోగిన స్థానిక ఎన్నికల

# నగారా

- బిసి రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లీయర్
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు
- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానిక ఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా 12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర

మిగతా2లో...

## పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు

### మొదటిసారిగా పైరసీ గ్యాంగ్‌ను పట్టుకున్నాం : సీపీ ఆనంద్



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని.. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్

మిగతా2లో...

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం : రాంచందర్‌రావు



2లో

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

# పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికులు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ

మిగతా2లో...



## గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు

మిగతా2లో...

## నగరంలో పేదలకు రూ.5కే

# అల్పాహారం

### రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ


మిగతా2లో...



## తన స్టాప్ వచ్చిసింది.. ప్రయాణం కొనసాగుతుంది

### - చివరి రోజు బస్‌లో ప్రయాణం... సజ్జనార్ ఆసక్తికర ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు ముగుస్తుంటాయని,



## నిండుకుండల్లా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం

**నిజామాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులైన సింగూరు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్‌లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో జలాశయాలు నిండుకుండలా మారాయి. అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను

మిగతా2లో...

## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ

# విధ్వంసం

- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ
- ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



2లో

# ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అ÷-దదెకుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఎలోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఎలోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

# సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చా మని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించ లేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం : రాంచందర్‌రావు

/హైదరాబాద్, సెప్టెంబర్29: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపా ఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొ చ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు.

# ప్రజలకు కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

/హైదరాబాద్, సెప్టెంబర్29: సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమిషనర్‌రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు. **ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత...** నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15, ఎన్నికల తేదీ- అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు- నవంబర్ 11, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత, నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15, పరిశీలన: అక్టోబర్ 16, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19, ఎన్నికల తేదీ- అక్టోబర్ 27, ఓట్ల లెక్కింపు- నవంబర్ 11, గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత, నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19, పరిశీలన: అక్టోబర్ 20, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23, ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31, గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత, నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21, చివరి తేదీ: అక్టోబర్ 23, పరిశీలన: అక్టోబర్ 24, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27, ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4, గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత, నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25, చివరి తేదీ: అక్టోబర్ 27, పరిశీలన: అక్టోబర్ 28, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31, ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

# నిండుకుండల్లా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 158 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 94,383 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 96,003 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారు. 29.917 టీఎంసీల పూర్తి సామర్థ్యం గల ప్రాజెక్టులో ప్రస్తుతం 18.237 టీఎంసీల నీరు ఉంది. ఇక నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. 39 గేట్లను ఎత్తివేసి 4,10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి 3,40,000 క్యూసెక్కుల నీరు వస్తోంది. 1091 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టానికి, ప్రస్తుతం 1083.30 అడుగుల వద్ద ఉంది. 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి, ప్రస్తుతం 54.623 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1,50,244 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు 21 గేట్లను ఎత్తివేసి 1,51,144 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా, ప్రస్తుతం 1401.22 అడుగుల వద్ద ఉంది. అలాగే, 17.802 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 12.736 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో ఇన్ ఎ÷-లో కొనసాగుతోంది. ప్రాజెక్టులోని 26 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 5,86,379 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తాన్ని బయటకు పంపుతున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 585.50 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 44.3 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

/హైదరాబాద్, సెప్టెంబర్29: బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

# పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడించారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలబై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిఫ్టో కరెన్సీ ట్రేడింగ్ ఫ్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని.. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు. ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ. 14, మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19 ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే

# తన స్టాప్ వచ్చిసింది..ప్రయాణం కొనసాగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. టీజీఎస్ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను

# అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు

**-టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**







**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29, (పీపుల్స్ న్యూస్ ) :** దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సత్యం శ్రీరంగం చేతులమీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్ప కుండా మంచి జరుగుతుందని, ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ఎక్కడైతే బోగముంటుందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ బోగముండదు కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయి అన్నారు. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యూగేందర్, సత్యం యాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 'సద్దుల బతుకమ్మ' సంబురం



**రామగిరి, సెప్టెంబర్ 29:** పుడమి తల్లి పూలశోభతో పులకరించింది. తీరొ క్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకే చో ట చేర్చి ఆడి పాడగా పల్లె..పట్నం హరివిల్లులా మారింది. సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ(పెద్ద బతుకమ్మ) సంబురాలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వైభవోపేతంగా జరిగాయి. ఆడ బిడ్డలు బతుకమ్మ పాటలతో ఆడిపాడటంతో ఊరు వాడ హోరెత్తాయి. వివిధ ఆలయాల ఆవరణల్లో నిర్వహించిన వేడుకలు అంబరాన్నంటాయి.రాత్రి వరకు ఆడిపాడిన మహిళలు వాయనాలు ఇచ్చి పుచ్చుకుని 'పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మ..మమ్ముల్ని చల్లంగా చూడమ్మా.. వచ్చే ఏడాది మళ్లీ రావమ్మ' అంటూ బతుకమ్మకు వీడ్కోలు పలికారు. అనంతరం గ్రామల్లోని చెర్వులు, కుంటలు, కాల్వల్లో నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురం చివరి రోజైన సద్దుల బతుకమ్మతో ముగిసింది.ఊరు నుంచి పట్టణం దాక తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి చివరి రోజు రాత్రి పొద్దుపోయే వరకు పెద్ద బతుకమ్మ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ పట్టణంలోని రామగిరిలోని శ్రీసీతారామచంద్రస్వామిదేవస్థానం, వీటీ కాలనీ శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలతోపాటు దేవరకొండలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, శివాలయంతో పాటు కొండమల్లేపల్లిలోని కన్యకా పరమేశ్వరి ఆలయం తదితర ప్రాంతాల్లో ఉత్సవాలు ఘనంగా జరిపారు మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్‌తో పాటు అన్ని నియోజక వర్గాలు, గ్రామాల్లో సంబురం అంబరాన్నంటింది. అనంతరం వివిధ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ఎస్ఎల్‌బీసీ కాల్వ, వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి రుస్తాపురంలో, వాసాలమర్రిలో, ఆత్మకూరు(ఎం)లోనివీర్ల చెరువు వద్ద, రాజాపేట మండలంలోని జాలలో, కొలనుపాకలో, అడ్డగూడూరు మండలకేంద్రంతో పాటు ధర్మారం, లక్ష్మీదేవికాల్వ, చిర్రగూడూరు,కోటమర్తి , గట్టుసింగారం, చిన్నపడిశాల, జానకిపురం,చౌళ్లరామారం,బొడ్డుగూడెం, డి.రేపాక, కంచనపల్లి, బీబీనగర్ పట్టణంతో పాటు మోత్కూరులో, పొడిచేడు, దత్తప్పగూడెం, పాలడుగు, అనాజిపురం, దాచారం, పాటిమట్ల, పనకబండ, సదర్శాపురం, ముశిపట్ల, రాగిబావి గ్రామాల్లో మహిళలు బతుకమ్మ ఆటపాటలతో హుషారెత్తించి, బతుకమ్మను చెరువుల చేశారు.

# యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

**- రేగొండలో మైసూరు బేకరీ ప్రారంభోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**





**రేగొండ,సెప్టెంబర్ 29(పీపుల్స్ న్యూస్)** యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన మునుస్వామి కి చెందిన మైసూరు బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా బలపడాలని ఎమ్మెల్యే సూచించారు. యువత స్థానికంగా వ్యాపార కేంద్రాలను ఆరంభించి ప్రజాసేవ చేస్తూ, ఉపాధి పొందాలని సూచించారు. యువత స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. తాము ఉపాధి పొందడంతో పాటు మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలను పొందాలన్నారు. భూపాలపల్లి, పరకాల పట్టణాలతో పాటు చుట్టుపక్కల ఉన్న కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల మండల కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న రేగొండ మండల కేంద్రం శరవేగంగా అన్ని వ్యాపారాలకు అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంట మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లావ్యవసాయం మార్కెట్ చైర్మన్ కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, ఎమ్మెస్సార్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మొడెం ఉమేష్ గౌడ్, గాజర్ల అశోక్ గౌడ్, సూధనబోయిన ఓం ప్రకాష్, లింగంపల్లి రామారావు, మటక సంతోష్, కట్టంగూరు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, మాజీ ఎంపీటీసీలు మైస బిక్షపతి, కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఐల శ్రీధర్ గౌడ్, కొట్టం చాలా చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాబీర్, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# నేటి నుంచి తనిఖీలు షురూ

**- అమల్లోకి ఎన్నికల కోడ్..**

**- మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్**

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక




సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సరైన పత్రాలు ఉంటేనే అనుమతి అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.అధికారులకు చూపించాల్సిన ఆధారాలు: బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి... వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు... ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు... వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

# నేటి నుంచి తనిఖీలు షురూ

**- అమల్లోకి ఎన్నికల కోడ్.**

**- మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్**

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు



తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ (%ꭓ%), జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సరైన పత్రాలు ఉంటేనే అనుమతి అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.అధికారులకు చూపించాల్సిన ఆధారాలు: బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి... వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు... ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు... వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

# రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు

**- రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు.**








**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29( పీపుల్స్ న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వీఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు.బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం మరియు ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వీడియో సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ములుగు జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి )అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు. అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, గో రాతలు తొలగించాలని ఆదేశించారు. ఈ రోజు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.

ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ నియమావళి అమలు

- కొత్త ప్రాజెక్టులు ప్రారంభాలు నిషేధం
- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారిని రాణి కుముదుని





ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (పీపుల్స్ న్యూస్)

ములుగు జిల్లా అధికారులకు స్థానిక సంస్థల ఎన్నికలకు అప్రమత్తంగా ఉండాలని నేటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికలు మూడు దఫాలుగానిర్వహిస్తామని వీడియో కాన్ఫరెన్స్ ద్వార

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులకు ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడ–నికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వీఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేసుకొని ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు.బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా అధికారులు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం మరియు ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు.అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిగురించి ఎంపిడిఓ లకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారుపోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.నంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వీడియో సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ములుగు జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి )అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు. అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు. ఈ రోజు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# తెలంగాణ హై కోర్టు స్టే ఎన్నికలు వాయిదా




హైదరాబాద్, సెప్టెంబరు29 : స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను (సోమవారం) విడుదల చేసింది తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘంమొదట ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. అయితే రాష్ట్ర హైకోర్టు స్టే కారణంగా తెలంగాణలో 14 ఎంపీటీసీ, 27 గ్రామపంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు వాయిదా పడనున్నాయి.మూడు విడతల్లో పంచాయతీ వార్డు ఎన్నికలు.కాగా, మూడు విడతల్లో గ్రామపంచాయతీ వార్డు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 1998 గ్రామపంచాయతీలు ఉండగా.. 17 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండో విడతలో 5414 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,890 వార్డులకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మూడో విడతలో 5521 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,788 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 2963, రెండో విడతలో 2786 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మొదటి విడతలో 292, రెండో విడతలో 273 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

# కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష, అధికారపక్షల నాయకుల మధ్య మాటల యుద్ధలు బీకర స్థాయికి చేరుకున్నాయి. నాయకుల సవాళ్లు ప్రతి సవాళ్ల మధ్య రాష్ట్ర రాజకీయాలు అట్టడుకుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన (సోమవారం) మీడియాతో మాట్లాడారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయిన చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా.. అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి వ్యాఖ్యలు చేశారు.

# గంగమ్మ ఒడిలో గౌరమ్మ

- ఉమ్మడి లక్ష్మీదేవి పేట గ్రామంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు.
- ఊరూరా వాడ వాడ ఉత్సాహంగా కదిలిన మహిళలు.
- తీరోక పూలతో పేర్చిన బతుకమ్మల మహిళల ఆటపాటలు.







ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్29(పీపుల్స్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర పండుగలలో మహిళల ప్రీతివంతమైన బతుకమ్మ పండగను అత్యంత భక్తిశ్రద్ధలతో తీరొక పూలను పేర్చి బతుకమ్మలతో తొమ్మిది రోజుల పండగ సద్దుల బతుకమ్మ ఉత్సవాలు సోమవారం రాత్రి మహిళల ఆట పాటలు కోలాటం డీజే పాటలతో అత్యంత వైభవంగా ముగిశాయి.వెంకటాపూర్ మండల కేంద్రంలోని లక్ష్మీదేవి పేట వివిధ గ్రామాల మహిళలు వేలాదిగా బతుకమ్మలను డప్పు చప్పుల మధ్యన డీజే పాటలతో ఉత్సాహంగా ఆట స్థలాలకు తరలి వెళ్లి బతుకమ్మ పాటలతో మహిళలు యువతి చిన్నారులు హెూరెత్తించారు. మూడు రోజుల అనంతరం సోమవారం ఉదయం నుంచి తీరోక పూలతో బతుకమ్మలను ఇంటింటా తీర్చడంలో ఇంతిల్లాది భక్తిశ్రద్ధలతో నిమగ్నమయ్యారు. బతుకమ్మ సందడి వాతావరణం ఇంటింటా పిల్లాపాపలతో కళకళలాడాయి. బతుకమ్మలను మధ్యాహ్నం వరకే తీరక పూలతో అలంకరించి గౌరమ్మను ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు జరుపుకున్నారు.సాయంత్రం 6 గంటల నుంచి బతుకమ్మ ఆడే ప్రదేశానికి వాడవాడ నుంచి మహిళలు పిల్లలు కొత్త దుస్తులు ధరించి కదిలిన దృశ్యం గ్రామాలలో కన్నుల పండుగగా తరలి వెళ్లారు. బతుకమ్మ ఆడే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు కారోబార్ లక్ష్మణ్ సిబ్బంది, పలు పార్టీలకు చెందిన నాయకులు డీజే సిస్టం ఏర్పాటు చేయడంతో పాటు లైటింగ్ వ్యవస్థను సమకూర్చారు. బతుకమ్మ ఆటలు ఉత్సవాల అనంతరం తమతో తీసుకెళ్లిన సత్తు ముద్దలు, స్వీట్ పదార్థాలు ఒకరికొకరికి ఇచ్చుకుంటూ వాయి నాలు తీసుకున్నారు. బతుకమ్మ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.


# తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు.



హైదరాబాద్: తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు.ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

# ప్రజా కేంద్రీకృత పోలీసులకు ప్రాధాన్యత ఇవ్వాలి: డిజిపి డాక్టర్ జితేందర్









హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్? 29,, (పీపుల్స్? న్యూస్? :

పోలీసు అధికారులు ప్రజా కేంద్రీకృత పోలీసింగ్ (సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్) కు ప్రాధాన్యత ను ఇవ్వాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం తన కార్యాలయ సమావేశ మందిరంలో డిజిపి కార్యాలయ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ డిజిపి డాక్టర్ జితేందర్ కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపిగా 14 నెలల పాటు పనిచేసినందుకు గర్వపడుతున్నానని విధి నిర్వహణలో తాను ప్రజా కేంద్రీకృత పోలిసింగకు ప్రాధాన్యత ఇచ్చానన్నారు. పోలీస్ సిబ్బంది సైతం సామాన్య ప్రజలలో భాగస్వాములు కాబట్టి వారిని కేంద్రీకృతంగా చేసుకొని పలు రకాల చర్యలు చేపట్టినట్లు డిజిపి తెలిపారు. పోలీసు సిబ్బంది, అధికారుల కృషి వల్ల తాను డిజిపి గా ఉన్నప్పుడు ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే నెంబర్ వన్ గా పేరు తెచ్చుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ చిత్తశుద్ధితో పనిచేసి తెలంగాణ పోలీస్ శాఖ స్థాయిని కొనసాగించాల్సి ఉందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత పోలీస్ సిబ్బంది మరింత మెరుగ్గా రాణిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ కు ప్రధాన కార్యాలయంగా ఉన్న డిజిపి కార్యాలయ ఉద్యోగులు సమర్థవంతంగా పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుంది అన్నారు. శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ..... శాంతిభద్రతల అడిషనల్ డిజిపిగా తాను, డిజిపి 14 నెలల క్రితం ఒకే రోజు ఉద్యోగ బాధ్యతలు బాధ్యతలు స్వీకరించామని, డిజిపి విధి నిర్వహణలో ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ల మీట్, యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు, టూరిజం పోలీస్, ఇండియా జస్టిస్ రిపోర్టు ప్రకారం తెలంగాణకు ప్రథమ స్థానం వంటి ఎన్నో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మల్టీ జోన్ ల ఐజిపీ లు శ్రీ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, తఫ్సీర్ ఇక్బాల్, ఐజీపీలు ఎం రమేష్, రమేష్ నాయుడు, ఎం శ్రీనివాసులు, సిఐడి ఎస్పీ నవీన్ కుమార్ , డిజిపి కార్యాలయ మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షులు సి. పవన్, ప్రధాన కార్యదర్శి హరిణి, కల్చరల్ సెక్రెటరీ శివరంజని, అధికారులు, సిబ్బంది తదితరులు వీడ్కోలు సమావేశం లో పాల్గొన్నారు

# అమల్లోకి ఎన్నికల కోడ్ మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్



హైదరాబాద్: తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్మెత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు.

# సీఐఐ సదస్సుకు ఎల్జీ సంస్థకు ప్రత్యేక ఆహ్వానం




**అమరావతి/దక్షిణ కొరియా, సెప్టెంబర్ 29:** దక్షిణ కొరియాలో ఏపీ మంత్రులు పి.నారాయణబీసీ జనార్ధన్ రెడ్డిల బృందం పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా ఎల్జీ కంపెనీ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ ఎల్జీ సంస్థ హెడ్ క్వార్టర్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎల్జీ కార్యాలయానికి విచ్చేసిన మంత్రులు పి. నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డిల బృందానికి ఎల్జీ సంస్థ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలను ఈ సందర్భంగా ఎల్జీ ప్రతినిధులకు మంత్రులు వివరించారు.అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఎల్జీ సంస్థ ప్రతినిధులను మంత్రులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిర ప్రభుత్వంతో అభివృద్ధి తీరుతెన్నులు, పెట్టుబడిదారులకు ఉన్న అపార అవకాశాలపై మంత్రుల బృందం వివరించింది. ఈ సమావేశంలో అధికారులు ఎం.టీ.కృష్ణ బాబు, కాటంనేని భాస్కర్, ఈడీబీ పాల్గొన్నారు.

# దారుణం విద్యార్థిని కాళ్లతో తన్నుతూ దాడి

**తిరుపతి జిల్లా, సెప్టెంబర్ 29:**




జిల్లాలోని నారాయణవనం సిద్ధార్థ కాలేజీ హాస్టల్‌లో దారుణం చోటు చేసుకుంది. జూనియర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు విచక్షణారహిత ంగా దాడి చేశారు. కాళ్లతో తన్ను తూ జూనియర్ విద్యార్థి పట్ల కిరాతకంగా ప్రవర్తించారు. సిద్ధార్థ కాలేజీలో మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు దాడి చేశారు. అంతేకాకు ండా తామేదో గొప్ప ఘనకార్యం చేస్తున్నట్లుగా విద్యార్థిని కొడుతున్న దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. మొత్తం ఆరుగురు సీనియర్ విద్యార్థులు ఈ దారుణానికి పాల్పడ్డారు. దాడి చేయడంతో పాటు ఈ విషయాన్ని బయటకు చెప్తే చంపేస్తాం అంటూ బెదిరింపులకు దిగారు. కాగా... ఈ విషయం బయటపడటంతో వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అయితే ఓ యువతి ప్రేమ వ్యవహారంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు చెబుతున్నారు.విషయం తెలిసిన వెంటనే బాధిత విద్యార్థి తల్లిదండ్రులు హుటాహుటిన హాస్టల్‌కు చేరుకున్నారు. గాయపడిన తమ బిడ్డను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. మంచి భవిష్యత్ కోసం హాస్టల్‌లో ఉండి చదివిస్తుంటే తమ బిడ్డపై ఇంత దారుణంగా దాడికి పాల్పడ్డారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఘటనపై బాధిత విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దాడికి పాల్పడిన ఆరుగురు విద్యార్థులపై నారాయణవనం పోలీసులు కేసు నమోదు చేశారు. సీనియర్ల దాడిలో గాయపడిన విద్యార్థిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఈ ఘటనపై సిద్ధార్థ కాలేజ్ యాజమాన్యం వెంటనే స్పందిస్తూ... సీనియర్ విద్యార్థులపై చర్యలు తీసుకుంది. చితకబాదినందుక గాను వారిని సస్పెండ్ చేస్తూ కాలేజ్ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.

# ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్



**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ.. ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రూ.2లక్షలతో రెండు ష్యూరిటీలు ఇవ్వాలని ఆదేశించింది. వారంలో రెండుసార్లు సంతకాలు పెట్టాలని సూచించింది. కాగా, ప్రస్తుతం లిక్కర్ కేసులో ఏ-4 నిందితుడిగా ఎంపీ మిథున్ రెడ్డి ఉన్నారు. ప్రస్తుతం రాజమండ్రి జైల్లో ఉన్న మిథున్ రెడ్డి (మంగళవారం) జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## శ్రీగిరి క్షేత్రంలో వైభవోపేతంగా శరన్నవరాత్రులు



**శ్రీశైలం :** జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రంలో దసరా మహోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో రోజైన సోమవారం భ్రమరాంబ అమ్మవారు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నందిని వాహనంగా చేసుకొని నాలుగు చేతుల్లో వర, అభయ ముద్రలతోపాటు త్రిశూలం, ఢమరుకాన్ని ఆయుధాలగా ధరించి దివ్యకాంతులను ప్రసరింపజేస్తూ తెల్లని రంగులో శాంతస్వరూపిణిగా భక్తులను అమ్మవారు కటాక్షించారు.నవదుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా శాస్త్రాలు చెబుతున్నాయి. మహాగౌరి పార్వతిరూపంలో పరమశివుని భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేసింది. ఈ తపస్సు కారణంగా ఆమె శరీరం నల్లగా మారుతుంది. ఆ తపస్సుకు ప్రసన్నుడైన పరమశివుడు అమ్మవారి శరీరంపై గంగాజలాన్ని చిలకరించాడు. అప్పుడు ఆ దేవి తేజోవంతమైన గౌరవర్ణంతో అలరారింది. అందుకే ఈ దేవి మహాగౌరిగా పిలుస్తారు. దసరా మహోత్సవాల ఎనిమిదో రోజున ఈ దేవిని పూజిస్తారు.

# ప్రకాశం బ్యారేజ్‌కు వరద ఉధృతి

**అమరావతి, సెప్టెంబర్ 29:** ప్రకాశం బ్యారేజ్‌కు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రేపల్లె , వేమూరు నియోజకవర్గ కరకట్టకు అనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను అధికారులు నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. కృష్ణానది కరకట్ట వెంబడి పరిస్థితిని అధికారులు ఎప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవిన్యూ అధికారులకు, పోలీసులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.కరకట్ట ప్రాంతంలో గండి పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కృష్ణా నది పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నదిని గానీ, కాలువలను గానీ దాటే ప్రయత్నం చేయవద్దని.. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో జరిగే వదంతులను



నమ్మవద్దన్నారు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.కాగా.. ప్రకాశం బ్యారేజీకి వరద భారీగా పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజ్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 6.81 లక్షల క్యూసెక్కులుగా ఉంది. దీంతో అధికారులు బ్యారేజీ 69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి వరద నీటిని విడుదల చేశారు. వరద ఉధృతి నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంత అధికారులను రెవెన్యూ శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. విజయవాడ బెర్న్‌పార్క్ వద్ద టూరిజం సిబ్బంది అప్రమత్తమైంది. పర్యాటకశాఖ బోట్లను డ్రైవర్లు తాళ్లతో కట్టేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే వారితో పాటు లంక ప్రాంతం వాసుల్ని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరద ప్రవాహం నేపథ్యంలో అక్టోబర్ రెండున జరిగే దుర్గమ్మ తెప్పోత్సవం కేవలం నది ఒడ్డుకే పరిమితం చేసే అవకాశం ఉంది.

# ఢిల్లీకి చంద్రబాబు, లోకేశ్ ప్రధాని మోదీని కలిసి

**అమరావతి, సెప్టెంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. మంగళవారం ఉదయం వీరిద్దరూ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. సీఐఐ సదస్సు లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ ఆయన భేటీ కానున్నారు. అక్టోబర్ 16వ తేదీన కర్నూలులో జీఎస్టీ 2. 0 కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు అధికారికంగా ఆహ్వానించనున్నారు. మరోవైపు నారా లోకేశ్ సైతం న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో సమావేశమవుతారని తెలుస్తోంది.అక్టోబరు 16వ తేదీన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని మోదీ



పర్యటించనున్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కర్నూలు నగరంలో ప్రధాని రోడ్‌షో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తోపాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలూ పాల్గొంటారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఇప్పటికే పూర్తి చేసిన పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. శ్రీశైలంలోని మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఓర్వకల్లు సమీపంలోని ప్రధాని సభ ఏర్పాటుకు అనువైన స్థలం కోసం జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే పరిశీలిస్తున్నారు. కాగా, ఓర్వకల్లు సమీపంలో 415 ఎకరాల విస్తీర్ణంలో జైరాజ్ ఇస్పాత్ ఉక్కు పరిశ్రమను ప్రధాని

# యాత్రీ కెఫేను ప్రారంభించిన కేంద్ర మంత్రి

**విజయవాడ, సెప్టెంబర్ 29:** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రీ కెఫేను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉడాన్ యాత్రీ కెఫేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కెఫేలో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికులతో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల



సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు.ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకు న్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యా దులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనుహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రీ కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాది , కారులు తదితరులు పాల్గొన్నారు.గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయు డు దర్శించుకునే అవకాశం ఉందని సమాచారం. ఇక ఈ రోజు అమ్మ వారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమి స్తున్నారు. మూల నక్షత్రం కూడా కావడంతో.. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా ఇంద్రకీలాద్రికి చేరుకున్నా రు. మరోవైపు ఈ రోజు అమ్మవారికి ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు.

# జగన్‌పై పీవీఎన్ మాధవ్ షాకింగ్ కామెంట్స్

**ఢిల్లీ:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏబీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుడిల నిర్మాణం చేస్తే మీకేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించపర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు.ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్



రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేశామని మాధవ్ గుర్తు చేశారు. సెప్టెంబర్ 14వ తేదీ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించామని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక కార్యక్రమాలు ప్రభావవంతంగా ముందుకు తీసుకెళ్లామని అన్నారు. తమ ప్రాంతంలో ఉన్న సంచార జాతులకు హక్కులను కల్పించే స్ఫూర్తిగా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. విశ్వకర్మ విగ్రహాన్ని రాజధానిలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుని కోరినట్లు చెప్పారు. గుర్రం జాషువా జయంతి పెద్ద ఎత్తున నిర్వహించినట్లు స్పష్టం చేశారు. గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాదిసంతల పేరిట ఖాదీ చేనేత వస్త్ర కళలకు సంబంధించిన స్వదేశీ మేళా నిర్వహించనున్నట్లు మాధవ్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం నేతృత్వం లో ఖాదీ వస్త్రాల సంత నిర్వహిస్తామని పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అక్టోబర్ 2న విజయవా డలో నిర్వహించే ఖాదీ వస్త్రాల ప్రారంభోత్సవానికి రాబోతున్నారని తెలిపారు. ఆ సభలో దేశానికి సంబంధించిన వస్తువులను కొనాలని సీఎం పిలుపునిస్తారని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 జనరేషన్‌తో ముందే దసరా, దీపావళి వచ్చిం దని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తర్వాత తగ్గిన ధరల పట్టికలను షాపుల ముందు డిస్‌ప్లే చేసే విధంగా ఏర్పాటు చేయా లని ప్రభుత్వం తీసుకుందని మధవ్ స్పష్టం చేశారు.

# వైసీపీ ఆందోళన తిరువూరు కౌన్సిల్‌లో గందరగోళం

**ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 29:** తిరువూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వివాదంతో తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం దద్దరిల్లింది. వైసీపీ సభ్యులు ఛైర్పర్సన్ పోడియంను చుట్టిముట్టి సభను అడ్డుకున్నారు. అజెండాలో పొందుపర్చిన అంశాలపై చర్చ జరగకుండా వైసీపీ సభ్యులు వ్యక్తిగత అంశాలను సభలో లేవనెత్తారు. ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు వరసగా మూడు కౌన్సిల సమావేశాలకు డుమ్మా కొట్టారు. ఈ క్రమంలో మానవతా దృక్పదంతో తమ ఇద్దరు కౌన్సిలర్‌ల సభ్యత్వాన్ని పునరుద్ధరించాలంటూ వైసీపీ సభ్యులు చేసిన విజ్ఞప్తిని ఛైర్పర్సన్ తిరస్కరించారు. ఇద్దరు మహిళా కాన్సిలర్లు పెట్టుకున్న విజ్ఞప్తిని అధికారులు ఎజెండాలో పొందుపర్చారు. అయితే వైసీపీ సభ్యుల




విజ్ఞప్తికి టీడీపీ సభ్యులు అడ్డుతగిలారు.వైసీపీ సభ్యుల సభ్యత్వాన్ని ఆమోదించటం లేదని చైర్మన్ చెప్పటంతో సమావేశంలో ఓటింగ్‌కు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. ఓటింగ్‌లో 10 మంది టీడీపీ సభ్యులు వారి సభ్యత్వం పునరుద్ధరణకు వ్యతిరేకంగా ఓటు వేయగా 9 మంది వైసీపీ సభ్యులు అనుకూలంగా ఓటు వేయటంతో మరోసారి వైసీపీ సభ్యులు.. ఛైర్మన్ పొడియాన్ని చుట్టుముట్టి సభను అడ్డుకున్నారు. ఇద్దరు వైసీపీ సభ్యుల అనర్హత వేటుపై ఓటింగ్‌ను మినిట్స్‌లో రికార్డు చేసి సభ్యులు సంతకాలతో మున్సిపల్ ఉన్నతాధికారుల అనుమతి కొరకు డీఎంఏకు అధికారులు నివేదించారు. రానున్న సమావేశాలకు ఇద్దరు వైసీపీ కౌన్సిలర్‌లు తమ పదవి కోల్పోయే అవకాశం ఉంది.

# విజయ్ పార్టీ నాయకులపై కేసులు నమోదు



**చెన్నై, సెప్టెంబర్ 29 :** తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ నాయకులు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ పార్టీ అధినేత విజయ్ ప్రచారసభలో శనివారం తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనను రాజకీయం చేయబోమని, దీనిపై విచారణకు నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలుంటాయని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు.తొక్కిసలాట నెలకొన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిన చెప్పులు, చిరిగిన బ్యానర్లు, నలిగిన పార్టీ కండువాలు ఈ ఘటనకు మూగసాక్ష్యాలుగా నిలిచాయి. ఈ తొక్కిసలాటలో మృతుల సంఖ్య సోమవారానికి 41కి చేరింది. 80 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.మృతి చెందిన వారిలో ఒక్క కరూర్ జిల్లాకు చెందినవారే 32 మంది ఉన్నారు. జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఆదివారం ఘటనాస్థలిని పరిశీలించి, దుర్ఘటనకు సంబంధించి ఆరా తీశారు. ఇవాళ (సోమవారం) క్షతగాత్రులను విచారిస్తున్నారు. మృతులకు నివాళిగా (ఆదివారం) కరూర్ జిల్లాలో 15వేల దుకాణాలకు పైగా వ్యాపారులు మూసివేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్, నిర్మల్‌కుమార్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దశలో విజయ్‌ను అరెస్టు చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపించాయి.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా గ్రూప్



**మహారాష్ట్ర :** సహారా గ్రూప్ కంపెనీల భవిష్యత్తుకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు చేసుకున్నది. కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహారా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహరా గ్రూప్.పెండింగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది. ఎస్టేట్ బ్రోకరేజ్ కంపెనీల సేవలను ఉపయోగించినప్పటికీ సహారా గ్రూప్ ఆస్తులను లిక్విడేట్ చేయడం, విక్రయించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అసమర్థతను ఎత్తి చూపుతూ.. సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని చాలా కష్టంతో, దరఖాస్తుదారు, సహారా గ్రూప్ ప్రయత్నాల ద్వారా జమ చేశామని ఎస్ఐసీసీఎల్ తెలిపింది.నవంబర్ 2023లో సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణం తర్వాత.. గ్రూప్ తన ఏకైక నిర్ణయాధికారిని కోల్పోయిందని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. ఆయన తన జీవితకాలంలో గ్రూప్ తరఫున అన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు సహారా గ్రూప్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణలో పాల్గొనలేదని.. అయితే పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాలనే కుటుంబ సభ్యుల కోరికను దృష్టిలో ఉంచుకుని సహారా గ్రూప్ ఆస్తులను సాధ్యమైనంత ఎక్కువ ధరకు విక్రయించాలని.. ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించాలని, సహారా గ్రూప్ బాధ్యతలను తీర్చాలని, ప్రస్తుత ధిక్కార చర్యలను ముగించాలని నిర్ణయించినట్లుగా పిటిషన్‌లో పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సహారా గ్రూప్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఐసీసీఎల్ తెలిపిందిఎస్ఐసీసీఎల్ ప్రకారం.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఆచరణీయమైన ఆఫర్లు లేకపోవడం, అనేక పెండింగ్ వ్యాజ్యాల కారణంగా ఈ ప్రయత్నాలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వలేదని.. ఇది సమష్టిగా కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఆస్తుల మార్కెట్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు, సహారా గ్రూప్, ఇతర సీనియర్ అధికారులపై బహుళ దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించడం ద్వారా ప్రయత్నాలు మరింత క్లిష్టంగా మారాయని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. తాము పేర్కొన్నవన్నీ సమాంతర, సమన్వయం లేని చర్యలు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల మనసులో గందరగోళం, విరుద్ధమైన కథనాలు, అవసరమైన అనుమానాలను సృష్టించడమే కాకుండా సహారా గ్రూప్ తన ఆస్తులను డబ్బు ఆర్జించడానికి, కోర్టు ఆదేశాలను పాటించడానికి చేస్తున్న ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పిటిషన్‌లో పేర్కొంది.

# అన్ని వైపులా లోపం ఉంది కరూర్ తొక్కిసలాటపై చిదంబరం



**చెన్నై:** తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరంస్ప ందించారు. ఈ ఘటనకు సంబంధించి అన్ని వైపులా లోపం ఉందని ఆయన అన్నారు. నటుడు, టీవీకే నేత విజయ్ ఈనెల 27న కరూర్‌లో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు.దీనిపై తిరుచ్చిలో మీడియాతో చిదంబరం మాట్లాడుతూ, తొక్కిసలాట ఘటనపై తమిళనాడు కాంగ్రెస్ చీఫ్ కె.సెల్వపెరుంతగై పార్టీ వైఖరిని చెప్పారని, తన అభిప్రాయం కూడా అదేనని తెలిపారు. అయితే నిన్న, ఈరోజు వార్తాపత్రికలు చదవడం, టీవీలో విజువల్స్ చూసిన తర్వాత అన్ని వైపుల నుంచి లోపాలు ఉన్నట్టు తనకు అనిపించిందని చెప్పారు.'ఏవైతే లోపాలు కనిపించాయో వాటి ఆధారంగా ఒక పరిష్కారం సూచించాలని అనుకున్నాను. నా సూచనలను తమిళనాడు చీఫ్ సెక్రటరీకి తెలియచేశాను. ప్రభుత్వానికి కూడా చాలా సూచనలు వచ్చాయి. అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని రాజకీయ పార్టీలకు వర్తించే నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుంటుందని గట్టిగా చెప్పగలను' అని చిదంబరం అన్నారు.కరూర్ తొక్కసలాట మృతుల్లో 18 మంది మహిళలు, 13 మంది పురుషులు, ఐదుగురు యువతులు, ఐదుగురు యువకులు ఉన్నారు. మృతుల్లో కరూర్ జిల్లాకు చెందిన వారితో పాటు ఈరోడ్, తిరుపూరు, దిండిగల్ జిల్లాల నుంచి ఇద్దరేసి చొప్పున, సేలం జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు. మృతుల కుటుంబాలకు టీవీకే చీఫ్ విజయ్ రూ.20 లక్షలు చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటిం చారు. క్షతగాత్రులకు రూ.2 లక్షలు ఇస్తామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పీఎం జాతీయ సహాయనిధి నుంచి సాయం ప్రకటిం చారు. క్షతగాత్రులకు రూ.50,000 ఇవ్వనున్నారు. తమిళనాడు ప్రభుత్వం సైతం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పు న, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించింది.

# కేంద్రంతో చర్చలు లేవు లెహ్ ఎపెక్స్ బాడీ సంచలన నిర్ణయం





**న్యూఢిల్లీ:** లద్దాఖ్‌లో తిరిగి శాంతియుత పరిస్థితులు నెలకొనేంత వరకూ హోం మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి కమిటీతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని లెహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ) సోమవారంనాడు ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఎల్ఏబీకి చెందిన సభ్యులతో సహా లద్దాఖ్ ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం మధ్య అక్టోబర్ 6న చర్చలు జరగాల్సి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'శాంతి లేకుండా చర్చలు సాధ్యం కాదు' అని ఎల్ఏబీ ప్రకటించింది.లెహ్‌లో సోమవారంనాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లెహ్ అపెక్స్ బాడీ చైర్మన్ తుప్‌స్తాన్ ఛెవాంగ్ మాట్లాడారు. లద్దాఖ్‌లో నెలకొన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అక్కడ శాంతియుత పరిస్థితి నెలకొనేంత వరకూ ఎలాంటి చర్చల్లోనూ పాల్గొనరాదని తామంతా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. లద్దాఖ్‌లోని వాతావరణం భయాలు, ఆవేదన, ఆగ్రహంతో నిండి ఉన్నాయని, వీటిని కేంద్రం హోం శాఖ, యూటీ యంత్రాంగం పరిష్కరించాలని కోరారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించి రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చోటు కల్పించాలనే డిమాండ్‌పై లెహ్ ఎపెక్స్ బాడీ సెప్టెంబర్ 24న షట్‌డౌన్ పిలుపు ఇచ్చింది. ఈ సందర్భంగా ఆందోళనకారులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఆందోళనలకు ప్రధాన కారకుడిగా పేర్కొంటూ పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టు చేశారు.కాగా, లద్దాఖ్ ప్రజల డిమాండ్లపై నాలుగు నెలలుగా చర్చలు స్తంభించగా, అక్టోబర్ 6న చర్చలకు ఎల్ఏబీ, కార్గిల్ డెమోక్రాటిక్ అలయెన్స్ (కేడీఏ)ను కేంద్రం ఆహ్వానించింది. చర్చలకు ముందే లెహ్‌లో తాజా హింసాకాండ చెలరేగింది. దీనిపై తుప్‌స్తాన్ ఛెవాంగ్ మాట్లాడుతూ, 70 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం కేంద్రం లద్దాఖ్‌కు 2019 ఆగస్టులో కేంద్ర పాలిత ప్రాంతం (లెజిస్లేచర్ లేకుండా) హోదా మంజూరు చేసిందనీ, అయితే అది తాము ఆశించినట్టుగానూ, న్యాయబద్ధంగానూ లేదని చెప్పారు. 370వ అధికరణ, 35ఎ అధికరణ కింద తమకు లభించిన రక్షణలకు, ప్రజాస్వామ్యానికి గండి పడిందని, దీంతో తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం తాజా ఆందోళనలకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. తొలుత తమ హక్కులను పరిరక్షిస్తామని హామీ ఇచ్చినప్పటికీ తమ డిమాండ్లపై ఐదేళ్లుగా చర్చలు నడుస్తూనే ఉన్నాయన్నారు. శాంతియుతంగానే తాము ఆందోళనలు చేస్తున్నామని, అయితే సెప్టెంబర్ 24న ఎవరూ ఊహించని విధంగా సీఆర్‌పీఎఫ్ తీవ్ర బలప్రయోగంతో తమ ప్రజలను పొట్టనపెట్టుకుందని, పలువురిని గాయపరించిందని అన్నారు. దీంతో లద్దాఖ్ ప్రజల్లో ఆగ్రహం, తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని చెప్పారు..

# పాక్ ప్రధానికి ఊహించని షాక్ పీఓకేలో తిరగబడ్డ ప్రజలు



**పాక్:** పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఊహించని షాక్ తగిలింది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు చేపట్టారు. ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. సోమవారం వందలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రధాని షరీఫ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీలు చేపట్టారు. ముజఫరాబాద్, రావల్‌కోట్‌తో పాటు పలు ప్రాంతాల్లో స్కూళ్లు, షాపులు, ఇతర వ్యాపారాలు మూతపడ్డాయి. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు పూనుకున్నారు.వీలైనంత త్వరగా నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకురావాలని షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ టారీఫ్‌లు తగ్గించాలని, నిత్యావసర వస్తువులపై సబ్సిడీ ఇవ్వాలని అడుగుతున్నారు. కాశ్మీర్ శరణార్థులకు కేటాయించిన 12 అసెంబ్లీ స్థానాలను కూడా తీసేయాలని పట్టుబడుతున్నారు. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నికల హామీలను వీలైనంత త్వరగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక, నిరసనల నేపథ్యంలో షరీఫ్ ప్రభుత్వం అలెర్ట్ అయింది. పరిస్థితులు చెయ్యి దాటిపోకుండా ఉండటానికి చర్యలు మొదలెట్టింది.పీఓకేలోని పలు ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేసింది. పెద్ద ఎత్తున భద్రతా దళాలను రంగంలోకి దించింది. పంజాబ్ నుంచి వేల మంది సైనికులు పీఓకేకు వెళ్లారు. శనివారం, ఆదివారం ప్రముఖ సిటీలకు వెళ్లే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ఆర్మీ మూసివేసింది. ఏఏసీ కీలక నేత షౌకత్ నవాజ్ మిర్ మాట్లాడుతూ.. 'మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయటం లేదు. గత 70 ఏళ్లుగా మాకు అందకుండా పోతున్న ప్రాథమిక హక్కుల కోసం పోరాటం చేస్తున్నాం' అని అన్నారు. ఇక, ఏఏసీ నాయకులు, ప్రభుత్వానికి మధ్య చర్చలు జరుగుతున్నాయి. కానీ, చర్చలు మాత్రం ఓ కొలిక్కి లేదు.

# షర్మిల మత ప్రచారం చేశారు పీవీఎన్ మాధవ్ కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ:** ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన (సోమవారం) మీడియాతో మాట్లాడారు.వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు.

# మహారాష్ట్రలో మత ఘర్షణలు లాఠీచార్జి, 30 మంది అరెస్టు



**ముంబై:** 'ఐ లవ్ మహమ్మద్' వివాదంపై మహారాష్ట్రలోని అహిల్యానగర్ లో మత ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. 30 మందిని అరెస్టు చేశారు. వివాదం ఇలా మొదలైంది. అహిల్యానగర్ సిటీలోని మలివాడ ప్రాంతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు 'ఐ లవ్ మహమ్మద్' రంగోలిని ఏర్పాటు చేశారు. దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహిస్తూ ఒక వర్గానికి చెందిన వందలాది మంది సిటీలోని కొత్వాలి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనలకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై వదంతులు నమ్మరాదని ప్రజలను కోరారు.కాగా, రంగోలి వేసిన వ్యక్తులను స్థానిక పోలీసులు గుర్తించారు. ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఒకరు పోలీసు కస్టడీలో ఉన్నారు. రంగోలి వివాదంతో రోడ్ల పైకి వచ్చిన పలువురిని అదుపు చేసేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అహిల్యా నగర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశామని, ప్రజలు వదంతులు నమ్మరాదని పోలీసులు కోరారు.

# ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం



**కేరళ:** ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ ను వ్యతిరేకిస్తూ చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ , ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి.ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు.ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్ అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

# కన్సల్టెంట్‌గా పనిచేశా రూ.241 కోట్లు సంపాదించా



**పాట్నా:** ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ నిధుల గురించి బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా ఆయన కోట్లు సేకరించారని ఆరోపించారు. 'నష్టాల్లో నడుస్తున్న కంపెనీలు ప్రశాంత్ కిషోర్‌కు మాత్రమే కోట్ల రూపాయలు ఎందుకు ఇస్తాయి? కాంగ్రెస్ పాలనలో (కేంద్రంలో) ప్రతి గ్రామస్తుడికి 'స్కామ్' అనే పదం తెలిసినట్లే, ప్రశాంత్ కిషోర్ ద్వారా రౌండ్-ట్రిప్పింగ్ అంటే ఏమిటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు.కాగా, ప్రశాంత్ కిషోర్ దీనిపై స్పందించారు. పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయని తెలిపారు. పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించినట్లు తెలిపారు. 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా. రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా' అని అన్నారు. పార్టీ ఖాతాలకు చెల్లింపులన్నీ చెక్కుల ద్వారా జరిగాయని తెలిపారు. ఇతర వనరుల నుంచి కూడా విరాళాలు అందినట్లు చెప్పారు. నిధుల సేకరణలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని అన్నారు.మరోవైపు సొంత రాష్ట్రమైన బీహార్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'నేను డబ్బు సంపాదించడానికి బీహార్ రాలేదు. నా దగ్గర ఉన్న ప్రతి రూపాయి ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నది. ఈ వ్యవస్థ మారే వరకు పదేళ్ల పాటు నేను బీహార్‌లోనే ఉంటా' అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు.

# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !



ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు. భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు

## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం



**హైదరాబాద్,సెప్టెంబర్29:** సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్ంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు




## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు

**తిరుమల,సెప్టెంబర్29:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలా ధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహార తులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రి వాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణర థంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు.

# సరవస్వతీ దేవిగా కనకదుర్గమ్మ

## ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

**విజయవాడ,సెప్టెంబర్29:** ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్బగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే



యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

మంగళవారం, సెప్టెంబర్ 30, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# యువశక్తి మేల్కొలుపు మత్తు మహమ్మారికి చెక్, డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి





తాడపత్రి సెప్టెంబర్ 29 :తాడపత్రి పట్టణంలో మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్వాడ 2025 కార్యక్రమాల్లో భాగంగా, యువతలో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో మత్తు పదార్థాల నిషేధిత భారత నిర్మాణం కోసం శ్రీ మోదీ గారి పిలుపునకు స్పందిస్తూ, ఈరోజు తాడిపత్రి పట్టణంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాపరెడ్డి గారి ఆధ్వర్యంలో, సర్ సివి రామన్ జూనియర్ కళాశాల ఛైర్మన్ భాస్కర్ రెడ్డి గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన సదస్సులో విద్యార్థినీ విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం మరియు చెడు వ్యసనాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి వివరించి, అవి వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా అడ్డంకిగా మారతాయని సూచించారు. యువత దేశ భవిష్యత్తు కాబట్టి, వారు ఆరోగ్యవంతమైన జీవన శైలిని అనుసరించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో బీజేపీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, మాజీ నియోజకవర్గ కన్వీనర్ రంగనాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నా రంగనాయకులు, కృష్ణమోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాయకులు మాట్లాడుతూ, యువత డ్రగ్స్‌కి

# తాడిపత్రి పట్టణంలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి





తాడిపత్రి ప్రతినిధి 29 :అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సోమవారం నాడు పర్యటించారు. పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద లోక్ కళ్యాణ్ మేళా, అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జేసీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. పీఎం స్వానిది కింద మంజూరైన పట్టణంలోని నిరుపేదలకు ఏడు శాతం వడ్డీతో రుణాల పత్రాలను పట్టణంలోని నిరుపేదలకు మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. లబ్ధిదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# హిమాచల్ ప్రదేశ్ జడ్జి జస్టిస్ రంజన్ శర్మ



శ్రీకాళహస్తి సెప్టెంబర్ 29 :శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో జస్టిస్ రంజన్ శర్మ,జడ్జి హిమాచల్ ప్రదేశ్ ఈరోజు కుటుంబ సమేతంగా శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చే శారు. ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేయించినారుకార్యక్రమంలో ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఆలయ ఏ వో విద్యాసాగర్ ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శన్,
ఏ పి ఆర్ ఓ రవి,స్థానిక కోర్టు న్యాయమూర్తులు శ్రీనివాస నాయక్ బేబీ రాణి, కోర్టు పర్యవేక్షకులు రవి మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తచెరువులో రెండు కోట్ల రూపాయలతో రోడ్డు వైన్డింగ్ పనులకు శ్రీకారం





పుట్టపర్తి ప్రతినిధి 29 :కొత్తచెరువు రోడ్డకు మహర్దశ మార్కెట్ యార్డ్ నుంచి సందీప్ థియేటర్ వరకు నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలంలో ప్రధాన రహదారి అయిన పుట్టపర్తి ధర్మవరం రోడ్డు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్తచెరువు ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరి చేయించి తక్షణమే పనులు చేపట్టాలని టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన రోడ్డు వైండింగ్ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ రామకృష్ణ, రాష్ట్ర టిడిపి నాయకులు సాలగ శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మాధవి, భాగ్య, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, కొత్తచెరువు చెరువు సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్, మరియు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణలో వాసవి మాత



యాడికి ప్రతినిధి సెప్టెంబర్ 29 :యాడికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శరన్నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు సరస్వతీ దేవి అలంకరణ చేయడం జరిగింది ఉదయం ప్రతిరోజు లాగానే సుప్రభాత సేవ గంగా పూజ పంచామృత అభిషేకము పంచ హారతులు హోమాది కార్యక్రమాలు జపాలు పంచ హారతులు మహా మంగళహారతి కార్యక్రమం తో పాటు బిందె సేవా కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు మంగళ వాయిద్యాలతో బిందె కలశ సేవను నెత్తిపై పెట్టుకుని శోభాయాత్రగా రామాలయం వరకు వెళ్లి పూజలు నిర్వహించి సరస్వతీ దేవిని ఆహ్వానించి అమ్మవారి శాల వరకు తీసుకొని వచ్చి మహా మంగళహారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగినది సాయంత్రం కుంకుమార్చన మణిద్వీప వర్ణన పల్లకి సేవ తోపాటు 10 సంవత్సరాల లోపల బాలికలకు కన్యకా పూజ నిర్వహిస్తామని అలాగే బాలబాలికలకు పురాణాల్లోని కొన్ని ఘట్టాలు లో నాటకాలు వేసి క్విజ్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి బహుమతులు అందిస్తామని అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ ఉంటుందని యాడికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య మహిళా సంఘం యాడికి ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. మంత్రి సత్య కుమార్ యాదవ్






అనంతపురం ప్రతినిధి 29 :అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 1 లక్ష 42 వేల మందికి డా.ఎన్టీఆర్ వైద్య సేవ కింద గుండె జబ్బులకు సంబంధించిన వ్యాధులకు చికిత్స అందించి.. రూ. 1 వెయ్యి 4 కోట్లను ఖర్చు చేసామని గుండెచప్పుడు ఆగకుండా విశేషమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల సమాజానికి శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తూఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే గుండె జబ్బు బారిన పడకుండా కాపాడుకునే అవకాశం ఉందని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వైద్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం %u% వైద్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని శారదా నగర్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన వరల్డ్ హార్ట్ డే – 2025 మరియు కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో 100 ఇమేజ్ గైడెడ్ పీసీఐ (పీ సీ యు ఎస్ )లు మరియు 500 యాంజియోప్లాస్టీ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం %u% వైద్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.విజయశ్రీ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.కేఎల్.సుబ్రహ్మణ్యం, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.బేరెడ్డి కిశోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండెచప్పుడు ఆగకుండా విశేషమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల సమాజానికి శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. 25 ఏళ్లుగా వరల్డ్ హార్ట్ డే జరుగుతోందని, ఈ సంవత్సరం నినాదం డోంట్ మిస్ ఏ బీట్అంటే హృదయ వ్యాధులపై అవగాహన పెంచడం ద్వారా మన ప్రాణాలను మరియు మన ప్రియమైన వారి ప్రాణాలను కోల్పోకూడదని సూచిస్తోందని, దీనిపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు మరియు నివారణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బుల కారణంగా మరణిస్తున్న వారి సంఖ్య 20 శాతంగా ఉండగా, అయితే 80 శాతం నివారించదగ్గ జబ్బు ఇదని, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే గుండె జబ్బు బారిన పడకుండా కాపాడుకునే అవకాశం ఉంటున్నారు. మన రాష్ట్రంలో కూడా వస్తున్న వ్యాధుల్లో 18 నుంచి 22 శాతం గుండె జబ్బులకు సంబంధించినవి అని, మరణాలు కూడా దీని కారణంగా జరుగుతున్నాయన్నారు. దీనికోసం విస్తృతంగా గుండె జబ్బులపై అవగాహన కల్పించడం, ప్రజలను ఆదుకోవడం కోసం క్యాథ్ ల్యాబ్ లను పటిష్ట పరచడం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఒంగోలు, కడపలో క్యాథ్ ల్యాబ్ లను ప్రారంభించడం జరిగిందని, గత 15 నెలలుగా 1 లక్ష 42 వేల మందికి డా.ఎన్టీఆర్ వైద్య సేవ కింద గుండె జబ్బులకు సంబంధించిన వ్యాధులకు చికిత్స అందించడం జరిగిందని, దానికోసం 1 వెయ్యి 4 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో గోల్డెన్ అవర్ లో ప్రాణాలు పోకుండా ఉండేందుకోసం 175 సి.హెచ్.సిలలో, 54 ఏరియా హాస్పిటల్ లలో, 9 జిల్లా ఆస్పత్రులలో 45 వేల రూపాయలు విలువ చేసే టెనెక్టిప్ లేస్ అనే ఇంజక్షన్ ని ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. ఎవరైనా గుండె జబ్బులతో వస్తే వారికి గోల్డెన్ అవర్ లో ఇంజక్షన్ ఇవ్వడం ద్వారా వారి ప్రాణాలు పోకుండా ఉండేందుకు అవకాశం ఉందని, ఈ స్టెమీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 15 నెలలుగా ప్రారంభించిన నాటి నుండి 3,450 మంది ప్రాణాలను గోల్డెన్ అవర్ లో కాపాడడం జరిగిందని, ఇది కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం మీద ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. ఇంజక్షన్ల మీద ఏడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. గత ఏడాది కిందట అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇంట్రా వాస్కులర్ అల్ట్రా సౌండ్ ని కియా వారి సహకారంతో అధునాతన ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడి కార్డియాలజీ విభాగం 100 ఐ వి యు ఎస్ గైడెడ్ యాంజియోప్లాస్టీలు ఇంట్రా వస్ కలర్ అల్ట్రా సౌండ్,500 యాంజియోప్లాస్టీలు మరియు 1400 యాంజియోగ్రామ్లు పేద ప్రజల కోసం ఎన్ హెచ్ ఎస్ కార్డుల్, అనంతపురంలో విజయవంతంగా పూర్తిచేసిందన్నారు. ఇందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బందికి, కార్డియాలజిస్ట్ డా.సుభాష్ చంద్రబోస్ ని, అసోసియేట్ ప్రొఫెసర్లను మంత్రి అభినందించారు. ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా, జిజిహెచ్ లో, అతి ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ లో గాని ఇటువంటి అధునాతనమైన పరికరాలు లేవని, ఇంత అధునాతన సర్జరీలు ఇంతవరకు చేయలేదని, అటువంటిది అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోఈసర్జరీలుజరుగుతున్నాయని, ఇక్కడ ఒక్కొక్కటి 8 నుంచి 9 లక్షల ఖరీదైన ఐ వి యు ఎస్ గైడెడ్ యాంజియోప్లాస్టీలు చేయడం జరిగిందన్నారు. పేదలకు నాణ్యమైన, ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించే ప్రయత్నం జిజిహెచ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా జరిగిందని, ఇందుకు వారినిప్రత్యేకంగాఅభినందిస్తున్నామన్నారు. ఆసుపత్రులలో క్యాన్సర్ వ్యవస్థను మెరుగు పరిచే కార్యక్రమం మొదలుపెట్టామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్ లను జిజిహెచ్ సూపరింటెండెంట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్ తదితరులు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా.సుభాష్ చంద్రబోస్, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధికి మీ సహకారం అందించండిజిల్లా నూతన కలెక్టర్, ఎస్పీలకు పరిటాల సునీత విజ్ఞప్తి





పుట్టపర్తి ప్రతినిధి 29 :శాంతి భద్రతల విషయంలో మా సహకారం ఉంటుందన్న పరిటాల సునీతనియోజకవర్గ పరిస్థితుల్ని ఇరువురు అధికారులకు వివరించారు రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని శ్రీ సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఐపీఎస్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ లకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తికి వచ్చిన ఎమ్మెల్యే సునీత కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గ పరిస్థితుల గురించి కలెక్టర్ కు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి మీ సహకారం అవసరమని వివరించారు. మరోవైపు జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లి ఎస్పీ సతీష్ కుమార్ ను కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలో శాంతి భద్రతల గురించి చర్చించారు. మూడు మండలాల పరిధిలో గతంలో జరిగిన పరిణామాల్ని వివరించారు. శాంతి భద్రతల పరంగా తాము పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం ఉండాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

## 03 ముస్లిం కుటుంబాలను 03 సం:రాలుగా గ్రామ బహిష్కరణ చేసిన వారిపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని ముస్లిం కుటుంబాలకు న్యాయం చేయాలి



చిత్తూరు, సెప్టెంబర్29. ప్రతినిధి : చిత్తూరు జిల్లా యాదమరి మండలం బుడితి రెడ్డిపల్లి ముస్లిం వాడలో మూడు ముస్లిం కుటుంబాలను మూడు సంవత్సరాలుగా బహిష్కరణ చేసిన వారిపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని తీసుకొని ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ బుడితిరెడ్డిపల్లి యాదమరి మండలం గుడితి రెడ్డిపల్లి గ్రామ రెడ్డిపల్లి ముస్లిం వాడలో ఒక కుటుంబంలో ఒక మహిళ పెళ్లి చేసుకున్నారని నేపముతో మూడు సంవత్సరాలుగా ఆ గ్రామ ముఖ్యులు ఆ మూడు కుటుంబాలను బహిష్కరించి వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించ కూడదని షరతులు విధించిన వారిపై చట్ట ప్రకారంగా తగిన చర్యలు తీసుకొని మూడు కుటుంబాలు మూడు సంవత్సరాలుగా బహిష్కరించి వేధిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ఆ కుటుంబాలను అందరితో కలిపిడిగా ఉండే విధంగా జిల్లా కలెక్టర్ గారు సంబంధిత అధికారులు ఆదేశించి వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సంఘటనపై అదే గ్రామంలోని పంచాయతీ సర్పంచ్ గ్రామ సర్పంచ్ గారికి మాజీ సర్పంచ్ గారికి తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు చివరకు జిల్లాలో ముస్లింలకు పెద్ద దిక్కుగా ఉన్న కాజీ గారి సల్మాజ్ గారి సర్మాజ్ దృష్టికి తీసుకెళ్లిన వారు కూడా జిల్లా కలెక్టర్ కు సిపిఐ తెలియజేయాలని సలహా ఇవ్వడం జరిగిందన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్లు జిల్లా మేజిస్ట్రేట్ గా ఈ జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని బహిష్కరణకు గురి అయిన వారికి న్యాయం చేయాలని కలెక్టర్ గారికి బాధ్యతలు బాధ్యతలు బాధితులు రాతపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందిస్తూ హాల్లో ఉన్నటువంటి సంబంధిత అధికారులని పిలిచి వారికి న్యాయం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కేమని టి కోదండ కోదండయ్య కె విజయ గౌరీ రఘు రమాదేవి లత బహిష్కరణకు గురి అయిన రుక్సానా పా మీద మన్సూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# హనుమంత, గజవాహనాలపై శ్రీహరి వైభవం

- కన్నుల పండువుగా స్నపన తిరుమంజన సేవ
- అలరించిన కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- శ్రీవారిపై భక్తితో సారె సమర్పించిన చంద్రగిరి భక్తులు



తిరుపతి రూరల్సెప్టెంబర్ 29 : తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన సోమవారం ఉదయం 7 నుంచి 10.30 గంటల వరకు హనుమంత వాహనంపైన, రాత్రి 7 నుంచి 10.30 గంటల వరకు గజవాహనంపైన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారు కొలువుదీరి గ్రామంలోని వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. హనుమంత, గజవాహన సేవలలో స్వామి వారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. హనుమంత, గజవాహనాలపై విహరించే స్వామిని దర్శించుకుంటే సుఖ సంతోషాలతో పాటు మోక్షం కలుగుతుందన్న నమ్మకంతో భక్తులు తరలివచ్చారు. వాహన సేవలకు ముందు వేద పాఠశాల పిల్లలు వేదపారాయణం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

### భక్తుల సారె సమర్పణ

చంద్రగిరి మండలం ఎ.రంగంపేట, కందులవారిపల్లి, చిన్నరామాపురం, రామిరెడ్డిపల్లి, కొటాల, ఐతేపల్లి, అగరాల, ఎం.కొంగరవారిపల్లి, కలిరోడ్డుపల్లి, పనపాకం పంచాయతీలకు చెందిన భక్తులు శ్రీవారిపై అపారమైన భక్తితో సారెను తీసుకువచ్చారు. సారె తెచ్చిన భక్తులను గ్రామ శివార్ల నుంచి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాదరంగా స్వాగతం పలికి ఆలయంలో దర్శన ఏర్పాట్లు చేయించారు. అలాగే గజవాహనంకు తిరుపతి రూరల్ మండలం సి.గొల్లపల్లి, మల్లంగుంట, సి.మల్లవరం, గాంధీపురం అనంతరం అందరికీ దగ్గరుండి అల్పాహారం వడ్డించి ప్రతి ఒక్కరికీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. హనుమంత, గజ వాహనాల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవతా మూర్తుల కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### వైభవంగా వసంతోత్సవాలు

బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వివిధ రకాల వాహనాలపై కొలువుదీరి భక్తులను కటాక్షిస్తూ అలసిన స్వామి, అమ్మవార్లను సంతోష పరుస్తూ, స్వాంతన చేకూర్చడానికి నిర్వహించే వసంతోత్సవాన్ని సోమవారం సాయంత్రం 4గంటల నుంచి వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి తిరుచ్చిపై పుర వీధుల్లో ఊరేగిస్తూ చందనం కలిపిన నీళ్లతో మోతదారులతో పాటు ఉత్సవాలను నిర్వహించే ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు అందరూ చల్లుకున్నారు. వసంతోత్సవాల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో పాటు చెవిరెడ్డి రఘునాథరెడ్డి దంపతులు ఉన్నారు.

# ప్రపంచ విజ్ఞాన విస్తరణలో అనువాద ప్రక్రియ

**(30 సెప్టెంబర్ "అంతర్జాతీయ అనువాద దినోత్సవం" సందర్భంగా)**

భగవద్గీత బహు భాషల్లోకి అనువదించబడింది. కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రపంచ పౌర సమాజ ఏకీకరణలో భాష ప్రధాన భూమికను నిర్వహిస్తున్నది. భాష లేదా అనువాదం ద్వారా మన గుర్తింపు, సమాచార వితరణ, సామాజిక ఏకీకరణ, విద్య విస్తరణ, సాంస్కృతిక వైవిధ్యత, సాంస్కృతిక పరస్పర వినిమయం, సమ్మిళిత పరిజ్ఞానం, సంస్కృతి వారసత్వాల పరిరక్షణ, రాజకీయ ప్రమేయంతో ప్రగతి సాధన, ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చడం, శాస్త్రసాంకేతిక విషయ విస్తరణ లాంటి ప్రయోజనాలు ఒనగూడుతాయి. "అంతర్జాతీయ అనువాదకుల సమాఖ్య" చొరవతో అనువాదాన్ని ఒక వృత్తిగా ప్రోత్సహించడం, ప్రపంచవ్యాప్త అనువాదకుల పట్ల సంఘీభావం ప్రకటించడం జరుగుతోంది. విభిన్న భాషా సాంస్కృతిక నైపథ్యాల నుంచి వచ్చిన వ్యక్తుల మధ్య సంభాషణ, శాంతి, పరస్పర అవగాహనను ప్రోత్సహించడానికి అనువాదకులు, వ్యాఖ్యాతలు అవిశ్రాంత కృషి చేస్తున్నారు. భాషా సరిహద్దుల గుండా సమాచారం సజావుగా ప్రవహించే విధంగా చూసుకోవడానికి, తద్వారా మరింత పరస్పరం అనుసంధానించబడడానికి అనువాదకులు, వ్యాఖ్యాతలు ఎనలేని మేధో మథనం చేస్తున్నారు.

**అంతర్జాతీయ అనువాద దినం-2025 ఇతివృత్తం:**

సాహిత్య ప్రక్రియలో అనువాదకులు, వ్యాఖ్యాన పాత్ర మరువలేనిది. అనువాదకులు, వ్యాఖ్యాతలు, పరిభాష శాస్త్రవేత్తల సేవలను గుర్తు చేసుకోవడం, వారి ప్రాధాన్యాన్ని సాధారణ ప్రజలకు అవగాహన పర్చడానికి ప్రతి ఏట సెయింట్ జెరోమ్ పండుగ అయిన 30 సెప్టెంబర్ రోజున ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ అనువాద దినోత్సవం (ఇంటర్నేషనల్ ట్రాన్స్‌లేషన్ డే)" పాటించడం 2017 నుంచి ఆనవాయితీగా మారింది. సెయింట్ జెరోమ్ ద్వారా బైబిల్ గ్రంథం లాటిన్ భాషలోకి అనువదించబడింది. భాషా అనువాదకులు, వ్యాఖ్యాతలు, పరిభాష వేత్తల సమిష్టి కృషితో ఒక భాషలో దాగి ఉన్న విశేష విజ్ఞానం ఇతర భాషలు మాట్లాడే ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. అనువాద ప్రక్రియ ప్రయోజనాల్లో విషయ పరిజ్ఞాన వితరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన విస్తరణ, ప్రపంచ శాంతి-భద్రత స్థాపన, ప్రపంచ ప్రగతి లాంటివి వస్తాయి. అంతర్జాతీయ అనువాద దినం-2025 ఇతివృత్తంగా "అనువాదం ద్వారా మీరు నమ్మదగిన భవిష్యత్తును రూపొందించడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**భాషా సరిహద్దులను చెరిపివేస్తున్న అనువాదకులు:**

అనువాదం సంస్కృతులు, పౌర సంఘాలను కలిపే వారధిగా పని చేస్తున్నది. అనువాదకులు అనుభవిస్తున్న అసౌకర్యాలను, ఎదుర్కొంటున్న పలు సవాళ్లను లోతుగా అర్థం చేసుకోవడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. యంత్ర అనువాదం నుంచి కృత్రిమ మేధ వరకు అభివృద్ధి చెందుతున్న సాధనాల మధ్య అనువాదకుల ప్రాధాన్యం కొంత ప్రమాదంలో పడుతున్నట్లు భావిస్తున్నారు. వాణిజ్యం, సైన్స్, టెక్నాలజీ, వైద్యం, విద్య, అంతర్జాతీయ చట్టాలు,

రాజకీయాల కూడలిలో అనువాదకులు, వ్యాఖ్యాతలు సేవలు అందిస్తున్నారు. అనువాదం లేకుండా మనం మన భాషా సరిహద్దులను దాటలేం. ప్రపంచ పరిజ్ఞానాన్ని మన చెంతకు చేరుస్తున్న అనువాదకులు మన ప్రాణ స్నేహితులుగా మనకు విజ్ఞాన నీడలో సేదదీరే వాతావరణాలను కల్పిస్తున్నారు. సాహిత్య తెర వెనుక అవిరళ శ్రమ చేస్తున్న అనువాదకులు,

మనల్ని స్థానిక వేదిక నుంచి అంతర్జాతీయ వేదికకు పరిచయం చేస్తున్నారు. ఒక భాషలో దాగి ఉన్న విశ్వ రహస్యాలను మరొక భాషలోకి అద్భుతంగా, అందంగా అనువదిస్తున్న అనువాదకులు, వ్యాఖ్యాతలకు మనం అందరం

సర్వదా కృతజ్ఞతాపూర్వకంగా ఉందాం, అనువాద సాహిత్యాన్ని మనస్ఫూర్తిగా జీర్ణించుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

# డా. చిటికెనకు డా. వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య తొలి పురస్కార ప్రధానం







తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల పట్టణానికి చెందిన పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త, విమర్శకుడు, ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసెర్చ్ ఫోరం సభ్యుడు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్‌కి డా. వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య తొలి పురస్కారం ప్రధానం చేశారు. తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలు అందిస్తూ కవిగా, కథారచయితగా, విమర్శకుడిగా, సంపాదకీయకర్తగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన డా. చిటికెన కిరణ్ కుమార్ వంద పైచిలుకు పత్రికల్లో కథలు, కవితలు, వ్యాసాలు అనేకంగా రచించారు. ఈ సాహిత్య సేవలను గుర్తించి అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం వారు తెలంగాణ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం అఫ్జల్ గంజ్ హైదరాబాదులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ అధ్యక్షులు డా. రియాజ్ అలీ, పద్మశాలి అన్నసత్రాల మార్గదర్శకులు చిలువేరి కాశీనాథ్, అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, బైరి శ్రీనివాస్ లు శాలువా, మెమెంటో, వస్త్ర కిరీటం పూలమాల, ప్రశంసా పత్రాలతో డా. చిటికెన కిరణ్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు, వేలాది లలితగీతాలను రచించిన జాతీయ కవి, మహాకవి, సినీ గేయరచయితగా ఖ్యాతి పొందిన స్వర్గీయ డా. వడ్డేపల్లి కృష్ణ గారి స్మారకార్థంగా ప్రారంభించబడింది. తెలుగు సాహిత్యం, సినీ రంగం, సంగీతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అతిథులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా అవార్డును స్థాపించిన అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ, డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ సాహిత్య ప్రయాణం కొత్త తరాలకు ప్రేరణనిస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్వ జాయింట్ డైరెక్టర్ పాలడుగు సరోజినీ దేవి, ప్రముఖ కవయిత్రి డా. రాధాకుసుమ, తుమ్మ జనార్ధన్, సత్యవీణ మొండ్రేటి తదితరులు కవులు, రచయితలు పాల్గొన్నారు. ప్రత్యేకంగా నిర్వహించిన కవి సమ్మేళనం సాహిత్యాభిమానులను ఆకట్టుకుంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి**





స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా సోమవారం కొత్తపల్లిలో ఆశావహులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ గ్రామం నుండి బీజేపీ కి ఓట్లు సాధించిన విషయం కార్యకర్తలు మర్చిపోవద్దని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి అభివృద్ధి పనులపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి గెలిచే దిశగా వాడుకోవాలని సూచించారు. అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలన పై ప్రజలకు వివరించాలని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మధుకర్ రెడ్డి, వేల్పుల ఓదయ్య, భూంరెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, దిలీప్, కుంభం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సుగుణాకర్, కోతి రాజు, దేవేందర్ రెడ్డి, కాల్వ మల్లేశం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.......

**వైద్య విద్యార్థిని కి సన్మానం చేసిన బీజేపీ నాయకులు...**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి చెందిన ఇనుకొండ స్వప్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి నేత్రుత్వం లో నాయకులు సోమవారం సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఇతర రాష్ట్రాలలో సంచార జీవనం చేస్తూ కుటుంబాలను పోషించుకునే బేడ బుడిగె జంగం కులానికి చెందినటువంటి ఇనుకొండ రమేష్ -రాజేశ్వరి దంపతుల కూతురు మొదటి ప్రయత్నం లోనే వైద్య విద్య లో సీటు సాధించడం పై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీటు సాధించడం లో తల్లిదండ్రుల కృషి ఉందని అందుకే ప్రతీ తల్లిదండ్రులు బిడ్డల యొక్క అభివృద్ధి విషయం లో పట్టించుకోవాలని సూచించారు. వైద్య విద్య లో సీటు సాధించడం లో తనకు వెన్నంటి ఉండి సహకరించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు పాదాభివందనం చేస్తున్నట్లు స్వప్న తెలిపారు. తనకు అభినందనలు తెలిపిన గ్రామస్తులకు భవిష్యత్ లో అండగా ఉంటానని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు రేగూరి సుగుణాకర్, వేల్పుల ఓదయ్య, ఎడ్ల భూంరెడ్డి, కోతి రాజు, కిన్నెర ముత్తిలింగం, ఇనుకొండ విట్టల్, కుటుంబ సభ్యులు ఇనుకొండ సంపత్, ఇనుకొండ నరేష్, రాజు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు



**పుట్టపర్తి ప్రతినిధి 29 :** ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా 12 కోట్ల రూపాయలతో పుట్టపర్తిలో రోడ్లు వీధిలైట్ల త్రాగునీటి పనులకు మరమ్మతులకు భూమి కార్యక్రమం పుట్టపర్తిని దేశంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం. బాబా తన ఆధ్యాత్మికత బోధనలతో ప్రపంచ మానవాళికి సత్యధర్మ శాంతి ప్రేమలను తెలియజేశారని. పుట్టపర్తి కేంద్రంగా ప్రపంచ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందంటే బాబా చూపిన మార్గమేనని. సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు సమీపిస్తున్న తరుణంలోబాబా జయంతి వేడుకలకు పలు ప్రముఖులు విఐపి లు వివిఐపీలు దేశ విదేశీ భక్తులు రానున్న తరుణంలో ముమ్మరంగా ఏర్పాట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సత్య సాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి ఆర్జే రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రభుత్వం బాబా జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన సందర్భంగా పుట్టపర్తిలో 12 కోట్లతో విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో సత్య సాయి బాబా శత జయంతి వేడుకలకు తరలివచ్చే సత్యసాయి భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా వెస్ట్ గేట్ నుంచి వడ్డీ వంక వరకు 1.40 లక్షలతో రోడ్డు మరమ్మతు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి నాలుగు లైన్ల రోడ్డు మరమ్మత్తు పనులకు రెండు కోట్ల రూపాయలతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తి ఎమ్మార్వో ఆఫీస్ నుంచి హాస్పటల్ వరకు 1.70 కోట్లతో రోడ్డు మరమ్మత్తులు. బ్రాహ్మణపల్లి రోడ్డుకు 1.67 కోట్లతో మరమ్మత్తుల పనులకు శ్రీకారం చుట్టారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు సిసి రోడ్ల నిర్మాణాలకు 1.40 కోట్లతో భూమి పూజ త్రాగునీటి సమస్య నివారణకై నాలుగు లక్షల రూపాయలతో నూతన బోర్ పురవీధుల్లో ఎక్కడే గాని వీధిలైట్ల సమస్య తలెత్తకూడదని 3.33 లక్షలతో నూతన వీధిలైట్లు చిత్రావతి బ్రిడ్జి నుంచి సాయి నగర్ ఎస్ టి పి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు 8 లక్షల రూపాయలతో భూమి పూజ వంటి అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టి ప్రారంభించారు. పట్టణంలో ఎక్కడా చెత్త కనిపించకుండా పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శత జయంతి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి త్వరలోనే ఒక మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించబోతున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ బృహత్తర వేడుకలను దిగ్విజయం చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, స్పష్టం చేశారు. పుట్టపర్తిని దేశంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామని పుట్టపర్తి అభివృద్ధి కొరకు అధికారులు ప్రజలు పుర ప్రముఖులు రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేయాలని అప్పుడే పుట్టపర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి వీలు పడుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,

సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి ఆర్ జె రత్నాకర్, జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, మాజీ చైర్మన్లు బీసీ గంగన్న, బెస్త చలపతి, 20వ వార్డు కౌన్సిలర్ రత్నప్ప, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డి ఈ నరసింహమూర్తి, మరియు పుర ప్రముఖులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గాలిబాధ్యతలు స్వీకరించిన ఎం హరితలి

**శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు**





**వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా ఎం హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏ ఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన రాజన్న ఆలయ ఈవో రమాదేవి





**వేములవాడ :**నూతనంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. హరిత ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రమాదేవి ఆలయ అర్చకులతో కలిసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అర్చకులు కలెక్టర్ ఎం. హరితకు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు.

## రాజన్న సిరిసిల్ల అడిషనల్ అడిషనల్ కలెక్టర్ తో రాజన్న ఆలయ ఈవో మర్యాదపూర్వక భేటీ




**వేములవాడ :**శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి సోమవారంజిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ గడ్డం నగేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో ఆలయ తరఫున స్వామి వారి ప్రసాదాన్ని అడిషనల్ కలెక్టర్ కి అందజేయగా, ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన మున్నగు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గోశాల పర్యవేక్షకులు విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు మరియు ఆలయ ప్రధాన అర్చకులు గాలి పెల్లి శ్రీనివాస్, గోపన్న గారి చందు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్



**ప్రతినిధి వేములవాడ :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి గున్ను అనుపమ చక్రవర్తి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి విచ్చేసిన గౌరవ న్యాయమూర్తి కిఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. ప్రధాన ఆలయ పర్యవేక్షకుడు రాజేందర్ స్వామివారి ప్రసాదాన్ని గ న్యాయమూర్తి కి అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ అజయ్ కుమార్ జాదవ్ , సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఏ. ప్రవీణ్ వేములవాడ పట్టణ సీఐ శ్రీ వీరప్రసాద్ , ప్రోటోకాల్ జూనియర్ అసిస్టెంట్ శ్రీ సింహాచార్యులు, కోర్టు సిబ్బంది, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా స్థానిక





**వేములవాడ :** 23వ డివిజన్లోని సానిటేషన్ కార్మికులకు చీరలు మరియు డ్రెస్సులు పాయింట్ షర్ట్స్ పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ 2005 సంవత్సరం నుండి నేటి కి 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరము పరిశుద్ధ కార్మికులకు చీరలు బట్టలు పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుంది వారు చేస్తున్న సేవకు చిన్న కానుకగా మా బాధ్యతగా ఇవ్వడం జరిగింది

## రాయచోటి లో బైకును ఢీకొన్న కారు వ్యక్తికి తీవ్ర గాయాలు



**అన్నమయ్య జిల్లా :**రాయచోటి మాసాపేట సాయి శుభ కళ్యాణమండపం ఎదురుగా సోమవారం ద్విచక్ర వాహనం రోడ్డు దాటుతున్న సమయంలో వి ఆర్ విద్యాసంస్థలకు చెందిన కారు ఢీకొన్నది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు చలపతి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతని స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనను దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక పర్యవేక్షణ

**జిల్లా ఎస్పీ ధీరజ్ కుమిలి**



**రాయచోటి సెప్టెంబర్ 29 :**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఆలస్యం లేకుండా పరిష్కరించాలన్న దిశగా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను విన్నవించారు. ప్రధాన ఫిర్యాదులు భార్యాభర్తల విభేదాలు, ఆన్‌లైన్ మోసాలు, భూమి తగాదాలు మొదలైనవి. ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారుడితో ముఖాముఖి చర్చించి, సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజలకు చట్ట పరిమితిలో తక్షణ న్యాయం అందించడంపై ఆయన దృష్టి సారించారు.


## కనకదాసు సర్కిల్లో ఆక్రమణలు తొలగించి అభివృద్ధికి సహకారం అందించండి



**కళ్యాణదుర్గం ప్రతినిధి 29 సెప్టెంబర్ :** కళ్యాణదుర్గం పట్టణం కంబదూరు ఆర్ అండ్ బీ రింగ్ రోడ్డు నందు విగ్రహం ఏర్పాటు, అభివృద్ధికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో కనకదాసు సర్కిల్ అభి వృద్ధి చేస్తున్నారు.. నవంబర్ నెల 08 తేదీన భక్త కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరి ంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు లేదా విద్యా, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆహ్వానించారు.. కావున విగ్ర హ ఆవిష్కరణ లోగా కంబదూరు రింగ్ రోడ్డులో జరిగిన అక్రమణలను డివిజనల్ సర్వే యర్ ను పంపి సర్వే చేయించి ఆక్రమణలు తొలగించి కనకదాసు సర్కిల్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత్ బాబు ని కలసి వినతిపత్రం అందజేసిన కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కురుబ సంఘం నాయకులు తదితరులు.

## సరస్వతి దేవి అలంకరణలో యాడికి పెద్దమ్మ తల్లి





**యాడికి ప్రతినిధి సెప్టెంబర్ 29 :**యాడికి శ్రీ.పెద్దమ్మ తల్లికి శరన్నవరాత్రులలో భాగంగా 8వ రోజు సరస్వతీ దేవి అలంకరణ నిర్వహించారు విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు నవరాత్రులలో ప్రతిరోజు లాగే ఉదయము సుప్రభాత సేవ గంగా పూజ పంచామృతాభిషేకం హెూమాధి కార్యక్రమము పంచ హారతులు మహా మంగళహారతి అనంతరం దాదాపుగా 500 మందికి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు సాయంకాలం సంధ్య హారతి, కుంకుమార్చన మణిద్వీప వర్ణన భక్తి పాటలతో భజన కార్యక్రమము మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలియజేశారు.

## వెంకటాపురంలో దేవీ నవరాత్రులు-దసరా ఉత్సవాలు



**రామగిరి మండలం :**రామగిరి మండలంలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం శ్రీ ఎల్లమ్మ అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు పరిటాల సునీత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదిత రులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలి.. విశ్రాంతి ఉద్యోగులు



**కళ్యాణదుర్గం ప్రతినిధి సెప్టెంబర్ 29 :**ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలనే డిమాండ్ తో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం స్థానిక పెన్షనర్స్ భవన్ లో సోమవారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేధావులు,ఉద్యోగులు, పెన్ష నర్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వక్తలు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లాలో నే కాక రాయలసీమ ప్రాంతం లోనూ అలాగే తెలంగాణ లోని మహబూబ్ నగర్ ప్రాంతం లో విద్య, వైద్యం,గ్రామీణ అభివృద్ధి,మహిళా సాధికారిత, పేదరిక నిర్మూలన మొదలైనటువంటి అనేక విషయాలలో లాభాపేక్ష లేకుండా చిత్త శుద్ధితో పని చేస్తోందని అలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్సీఏ నిబంధనల పేరుతో అనుమతులను రద్దు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆసుపత్రులకు అనంతపురం జిల్లాలోని ప్రజలే కాకుండా చుట్టుపక్కల ఉన్నటువంటి రాష్ట్రాల నుండి కూడా నిత్యం వందలాది మంది రోగులు చికిత్స నిమిత్తం వస్తున్నారని కనుక ఆర్ డి టి సేవలు నిలిచిపోకుండా కేంద్ర ప్రభుత్వం సత్వరం ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఇవ్వాలని కోరారు. భారత దేశంలో రెండవ అతిపెద్ద కరువు జిల్లా అయినటువంటి అనంతపురం జిల్లాకు ఆర్డిటి సేవలు వరప్రదాయమని అలాంటి సంస్థకు తక్షణం ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఇచ్చేలా కృషి చేయాలని వారు ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో ఉద్యోగులు, పెన్షనర్స్, ఉపాధ్యాయులు, మేధావులు పాల్గొన్నారు.

## సెట్టూరు మండలం పెరుగు పాలెం పంచాయితీ లో గ్రామసభ







**ప్రతినిధి సెట్టూరు మండలం 29 :**సెట్టూరు మండల పెరుగు పాలెంపంచాయితీలో ఈరోజు ఉపాధి హామీ పనులకు సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహిం చడం జరిగింది 2024 /25 సంవత్సరానికి సంబంధించినా ఉపాధి హామీ పనులకు సోషల్ ఆడిట్ గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుగు తిమ్మరాజు టిడిపి సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి డిఆర్పి సుధాకర్ సార్ టి ఏ జ్యోతి చిత్తరంజన్ ఫీల్డ్ అసిస్టెంట్లు పెరుగు ప్రేమకుమార్ రఘు వార్డు మెంబర్ గొల్ల నాగరాజు గ్రామ పెద్దలు ప్రజలు ఉపాధి కూలీలు పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.

## కమలానగర్ లో దుర్గాదేవి ఉత్సవాలు భక్తాదులకు పెద్ద ఎత్తున అన్నప్రసాదాలు హాజరైన గొనుగుండ్ల విజయకుమార్, రాయల్ మురళి



**అనంతపురం ప్రతినిధి 29 :**అనంతపురం నగరంలో ప్రతి ఏడాది కమలానగర్ లోని దుర్గా చౌక్ వద్ద ఏర్పాటు చేస్తున్న దుర్గామాత ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగానే సోమవారం భక్తాదులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథులుగా గొనుగొండ్ల విజయకుమార్, రాయల్ మురళి హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాయల్ మురళి మాట్లాడుతూ ప్రతి ఏడాది కనక దుర్గమ్మ ఉత్సవ కమిటీ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నదని ఆయన కొనియాడారు.ఈ కమిటీలో సభ్యుడిగా ఉన్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.చెక్కా నాగేంద్ర అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని ప్రతిరోజు వివిధ రూపాల్లో అలంకరణ చేస్తున్నామని ఆయన వివరించారు... ఈ కార్యక్రమంలో శాప్ కమిటీ మెంబర్ శివ, టింకు, గిరి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీని సాధించేవరకు పోరాటాలు చేస్తాం ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి





**అనంతపురం ప్రతినిధి 29 :** పేదలకు సేవలు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్డీటీ కోసం ఎంతటి పోరాటాలకైనా సిద్ధమేనని ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కు ఆర్డీటీని కాపాడాలని కోరుతూ అఖిలపక్ష కమిటీ వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ.1969 నుండి నేటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్డీటీ చేసిన సేవలు పేద ప్రజలు మరిచిపోలేరన్నారు. విద్య, వైద్యం, ఉపాధి,వ్యవసాయ క్రీడ రంగాల్లో కుల మతాలు చూడకుండా సేవలందించిన ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులు ఆపడం బాధాకరమన్నారు.ఆర్డీటీ తరలిపోకుండా ఇప్పటికే వేలాదిమంది రోడ్లమీదకు వచ్చి ఆందోళన చేపట్టగా గ్రామా,మండల, నియోజకవర్గాల్లో వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తూనే ఉన్నారన్నారు.ఆర్డీటీఎఫ్ ఆర్ సి రిజిస్ట్రేషన్ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటాలు చేస్తామన్నారు.ఇప్పటికే అఖిలపక్ష కమిటీ దశల వారి ఉద్యమాలకుపిలుపునిచ్చిందన్నారు.అందులో భాగంగానే ఆగస్టు రెండు గాంధీ జయంతి రోజు ఆర్డీటీఎఫ్ ఆర్ సి రిజిస్ట్రర్షన్ ఆపడాన్ని వ్యతిరేకిస్తూ మౌన దీక్ష చేపడతామన్నారు.అలాగే అక్టోబర్ 16 కర్నూలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారని ఆర్డీటీఎఫ్ ఆర్ సి రిజిస్ట్రేషన్ చేస్తామనే హామీ ఇప్పించాల్సిన బాధ్యత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కుంటిమద్ది ఓబులేసు.చెన్న కేశవులు. చిన్న ఆంజనేయులు.మాల మహానాడు సుగుమంచి శ్రీనివాసులు.ఇండ్ల రమేష్.దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరినాథ్ రెడ్డి.లక్ష్మీదేవి.ఐఎంఎం భాష.బేడ బుడగ జంగం అంజి.ఎరుకుల సంక్షేమ సంఘం ముసలన్న.జై భీమ్ సేన సిసిఓబులేష్.ఆర్డీటీ అభిమాన సంఘం భీమ్.సేనరావు.గోవిందప్ప.చంద్రాయుడు.ఎస్సీ,ఎస్టీ జేఏసీ రామకృష్ణ.రాకెట్ల సూర్య నారాయణ.అదాం.సురేష్.శ్రీధర్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం మండలం చింతలపూడి మండలంలోని బ్రాందీ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు





**ఏలూరు జిల్లా ప్రతినిధి 29:**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత ,మేడం గారు, అండ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది సంయుక్తంగా కలిసి నాగిరెడ్డిగూడెం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , పాత నాటు సారాయి కేసులలో నిందితులుగా ఉన్న వాడిత్య కోట్లు, వాడిత్య సీత, మరియు వడిత్య చిలకమ్మ మొత్తం ముగ్గురును 129 ఎంబీఎస్ఎస్ చట్టం ప్రకారం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ చింతలపూడి వారి ఎదుట హాజరు పరచగా , తహసీల్దార్ వారు బైండ్ ఓవర్ బాండ్ విధించినారు అలాగే చింతలపూడి మండలం మరియు టి.నర్సాపురం మండలాల లోని రెండు బ్రాందీ షాపులను ఆకస్మిక తనిఖీలు జరిపి తగు సూచనలు జారీ చేసినారు.ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి .ఐ. భోగేశ్వర రావు , ఈ ఎస్ టి ఎఫ్ ఎస్.ఐ. డిఆరిఫ్ , ఏలూరు స్టేషన్ ఎస్.ఐ గారు, భీమడోలు స్టేషన్ ఎస్.ఐ. మరియు స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు.

## కాలనీల్లో మౌలిక వసతులు కల్పించండి

### కర్నూలు నగరపాలక పీజీఆర్ఎస్కు 29 అర్జీలు



**కర్నూలు ప్రతినిధి 29 :**నగరంలోని తమ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు నగరపాలక అధికారులకు అర్జీలు సమర్పించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్కుమార్ రెడ్డి అర్జీలు స్వీకరించారు. వివిధ విభాగాలకు సంబంధించి పీజీఆర్ఎస్కి 26 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి, ఇన్ఛార్జి ఎస్ఈ శేషసాయి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిసిపి వెంకటరమణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన అర్జీల్లో కొన్ని..

1. శ్రీరామ్నగర్, మద్దూర్నగర్ ప్రాంతాల్లో మాన్హెూల్స్పై మూతలు పెట్టాలని స్థానికులు ఆర్. నరసింహులు ఫిర్యాదు చేశారు.
2. కార్మూర్షనగర్, జనార్ధన్రావు నగర ప్రాంతాల్లో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సిపిఐ ప్రతినిధులు డి. నల్లన్న, రామకృష్ణ, శ్రీనివాసరావు విన్నవించారు.
3. 35వ వార్డు శివప్పనగర్ నందు సీసీ రహదారి నిర్మించాలని స్థానికులు టి. మధన్, రజిని, రాముడు కోరారు.
4. 19వ వార్డు సరస్వతినగర్ నందు ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు తొలగించాలని స్థానికులు బి. ఆనందరావు ఫిర్యాదు చేశారు.
5. 34వ వార్డు మహావీర్ కాలనీ పార్కు అభివృద్ధి చేయాలని స్థానికులు నారాయణరెడ్డి, జంబులయ్య అర్జీ ఇచ్చారు.
6. స్టాంటన్పురం శ్రీనివాసకాలనీ నందు తమ కాలనీ రహదారిపై అనధికార లేఅవుట్ వేసి, గ్రావెల్ ఎత్తు తగ్గించి రహదారిపై వెళ్లడానికి ఇబ్బందిగా మారిందని, రహదారి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు రియాజ్, అమీర్, రాముడు, దాదావలి, భాస్కర్రెడ్డి ఫిర్యాదు చేశారు

## బుక్కరాయసముద్రం లో,డిజిటల్ బుక్ పోస్టర్లు ఆవిష్కరణ

**అనంతపురం ప్రతినిధి 29 :**సింగన మల నియోజకవర్గంసమన్వయకర్త డాక్టర్. శైలజనాథ్ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రంమండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ పోస్టర్లను 'ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సింగనమల నియోజకవర్గం పరిశీలకులు ఎ ల్ ఎం మోహన్ రెడ్డి డాక్టర్ శైలజనాథ్ కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే 'డిజిటల్ బుక్' ను ఓపెన్ చేశారుప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి. కానీ దురదృష్టవశాత్తు ఏపీలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారు. ఇకపై ఎవరికి ఏ అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేయండి అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయి అని నాయకులు పేర్కొన్నారు.ఈ ప్రభుత్వంలో బాధితులుఎవరైనాసరేడీబీ.డబ్ల్యూఈవైఎస్ఆర్సీపీ.కామ్ అనే వెబ్సైట్లో నమోదు చేయవచ్చు. అదే విధంగా 04049171718 నంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయచ్చు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ నార్పల మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు సింగనమల మండల కన్వీనర్ పూల ప్రసాద్ గార్లదిన్నె నారాయణరెడ్డి ఎల్లనూరు బోగతి ప్రతాపరెడ్డి బుక్కరాయసముద్రం జడ్పీటీసి భాస్కర్ సర్పంచ్ పార్వతి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ మిద్దె కుళ్లాయప్ప బుక్కరాయసముద్రం మండల కన్వీనర్ గువ్వల శ్రీకాంత్ రెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సాకే రామాంజనేయులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి బూసి రామాంజనేయులు తాడిమర్రి కుల్లాయి స్వామి దిలీప్ తిరుపాలువివిధ మండల కన్వీనర్లు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం నియోజకవర్గ లబ్ధిదారులకు 67 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం ప్రతినిధి 29 :**ధర్మవరంని యోజవర్గలబ్ధిదారులకు. 67 లక్షలు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేశామని ఇప్పటి వరకు 6.31 కోట్లు ఆరోగ్య సహాయంచేశామని కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం మని మంత్రి సత్యకుమార్ యాదవ్అన్నారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ సోమవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 102 మంది లబ్ధిదారులకు రూ.67 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును గుర్తు చేస్తూ, పేదలు మరియు మధ్య తరగతి ప్రజలు అనారోగ్యసమస్యలతోబాధపడుతున్నప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు ప్రభుత్వ దృష్టికి వస్తున్నాయని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) మరియు ఎల్ఓసిల ద్వారా 5.63 కోట్లు లబ్ధిదారులకు అందించామని, ఇవాల్టి పంపిణీ అయిన 67 లక్షలతో కలిపి మొత్తం 6.31 కోట్లు ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చు చేశామని వెల్లడించారు.ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, కూటమి ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రతి అడుగూ వేస్తోందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో సంబంధం ఉన్న ఆరోగ్యరంగానికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు సమర్థవంతంగా, సానుకూల ఫలితాలను ఇచ్చే విధంగా వినియోగిస్తున్నామని, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం తన కర్తవ్యం అని స్పష్టం చేశారు.





# సూర్యకుమార్ యాదవ్ గొప్ప మనసు



ఆసియా కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను భారత్‌చిత్తుచేసిన విషయం తెలిసిందే. సమిష్టి ప్రదర్శనతో కదంతొక్కుతూ పాక్‌ను ఓడించిన టీమ్‌ఇండియా.. రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి ఆసియాకప్‌ను సగర్వంగా ముద్దాడింది. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న పరిస్థితిలో భారత్ తమ సత్తాఏంటో చేతల్లో చూపెట్టింది. ఈ విజయంతో ఆటగాళ్లు ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఈ సందర్భంగా టీమ్ ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్ టోర్నమెంట్ ఆడినందుకు తనకు వచ్చే మ్యాచ్ ఫీజును భారత సైన్యానికి, పహల్గామ్ ఉగ్రదాడి బాధితుల కుటుంబాలకు విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. విజయం అనంతరం సూర్యకుమార్ యాదవ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'ఈ టోర్రమెంట్ ద్వారా నాకు వచ్చే మ్యాచ్ ఫీజును సాయుధ దళాలకు, పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు సాయం చేయడానికి దానం చేయాలని నిర్ణయించుకున్నాను. జై హింద్' అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు సూర్య కుమార్ యాదవ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ఇది కద నిజమైన దేశభక్తి అంటే..' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తు న్నారు. భారత టీ20 ఆటగాళ్లు ఒక్కో మ్యాచ్‌కు రూ.4 లక్షల వరకూ అందుకుంటారు. ఈ లెక్కన 2025 ఆసియా కప్‌లో ఏడు మ్యాచ్‌లకు గానూ సూర్య కుమార్ యాదవ్‌కు రూ.28 లక్షలు అందుకోనున్నారు. ఈ మొత్తాన్ని ఇండియన్ ఆర్మీ, పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అందించనున్నారు.

# ఆసియా కప్ విజేత భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా ఎన్ని కోట్లంటే



ఆసియా కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను భారత్‌చిత్తుచేసింది. సమిష్టి ప్రదర్శనతో కదంతొక్కుతూ పాక్‌ను ఓడించిన టీమ్‌ఇండియారికార్డు స్థాయిలో తొమ్మిదో సారి ఆసియా కప్‌ను సగర్వంగా ముద్దాడింది. దీంతో టీమ్‌ఇండియాపై ప్రశంసల వర్షం కురుస్తోంది. జట్టు విజయంపై భారత క్రికెట్ బోర్డు కూడా తన సంతోషాన్ని పంచుకుంది. ఈ సందర్భంగా కీలక ప్రకటన చేసింది. ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టుకు భారీ నజరానా ప్రకటించింది. రూ.21 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఆటగాళ్లతోపాటూ సహాయ సిబ్బందికి కూడా అందించనున్నట్లు తెలిపింది. ఖాళీ చేతులతోనే టీమ్ ఇండియా సెలబ్రేషన్స్. ఆసియా కప్ టీ20 టోర్నీలో విజేతగా నిలిచిన టీమ్‌ఇండియా.. ట్రోఫీని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వి చేతుల మీదుగా తీసుకోవడానికి నిరాకరించిందిఖాళీ చేతులతోనే విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. ఫొటోలకు ఫోజులిచ్చిన అనంతరం టీమ్‌ఇండియా జట్టు అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఆసియాకప్‌లో భారత్ విజయదుందుభి మోగించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను పాతరేస్తూ ఫైనల్లో అదరగొట్టింది. టోర్నీలో ముచ్చటగా మూడోసారి దాయాదిని మట్టికరిపించిన టీమ్ ఇండియా దుబాయ్ నడిగడ్డపై మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించింది. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న పరిస్థితిలో భారత్ తమ సత్తాఏంటో చేతల్లో చూపెట్టింది. సమిష్టి ప్రదర్శనతో కదంతొక్కుతూ పాక్‌ను ఓడించిన టీమ్‌ఇండియా%ఔ%రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి ఆసియాకప్‌ను సగర్వంగా ముద్దాడింది. టోర్నీలో అపజయమన్నదే లేకుండా సాగిన టీమ్‌ఇండియా.. ఆదివారం చిరకాల ప్రత్యరితో ఆద్యంతం ఉత్కంఠగా జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో ఆ జట్టును 5 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. పాక్ నిర్దేశించిన 147 పరుగుల ఛేదనను భారత్ 19.3 ఓవర్లలో పూర్తిచేసింది.

# పీసీబీ చీఫ్ తీరుపై బీసీసీఐ ఆగ్రహం



ఆసియా కప్ ఫైనల్లో ఓ నాటకీయ పరిణామం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఫైనల్లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించగా.. ట్రోఫీని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వి చేతుల మీదుగా తీసుకోవడానికి నిరాకరించింది . దీంతో ఆసియా కప్, పతకాలతో నఖ్వీ అక్కడి నుంచి వెళ్లిపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నఖ్వీ తీరుపై బీసీసీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ.. మన దేశానికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తున్న వ్యక్తి నుంచి భారత జట్టు ట్రోఫీని స్వీకరించలేదని తెలిపారు. అంతమాత్రాన ఆయన ట్రోఫీని, పతకాలను తన హెూటల్‌కు ఎలా తీసుకెళ్తారు..? అంటూ ప్రశ్నించారు. ఇది ఊహించని పరిణామం అని పేర్కొన్నారు. దీనిపై నవంబర్ మొదటి వారంలో దుబాయ్ వేదికగా జరిగే ఐసీసీ సమావేశంలో ఈ విషయంపై గట్టిగా నిరసన తెలుపుతామని ఆయన వెల్లడించారు. నఖ్వీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు పాక్ అంతర్గత మంత్రి కూడా. దీంతో ఆయన తీరు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆసియా కప్ టీ20 టోర్నీలో విజేతగా నిలిచిన టీమ్‌ఇండియా.. ట్రోఫీ ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వి చేతుల మీదుగా తీసుకోవడానికి నిరాకరించింది ఖాళీ చేతులతోనే విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. ఫొటోలకు ఫోజులిచ్చిన అనంతరం టీమ్‌ఇండియా జట్టు అక్కడి నుంచి వెళ్లిపోయింది.

# తిలక్ అజేయ అర్ధ శతకం



ఆసియా కప్ ఫైనల్లో అజేయ భారత్ జయభేరి మోగించింది. ఊహించిన దానికంటే ఉత్కంఠగాసాగిన టైటిల్ పోరులో తిలక్ వర్మ (69 నాటౌట్)వీరోచిత పోరాటంతో ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 41 ఏళ్ల తర్వాత చిరకాల ప్రత్యర్థులు తలపడిన టైటిల్ పోరు అసలైన క్రికెట్ మజాను అభిమానులకు అందించింది. మునివేళ్లపై నిలబెడుతూ సాగిన పోరులో భారత్. తిలక్ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. సంజూ శాంసన్ (24), శివం దూబే(33)లతో అర్ధ సెంచరీ భాగస్వామ్యాలు నెలకొల్పిన తిలక్.. రవుఫ్ వేసిన చివరి ఓవర్లో సిక్సర్‌తో విజయాన్ని ఖాయం చేశాడు. ఒకే రన్ అవసరంకాగా.. రింకూ సింగ్(4 నాటౌట్) బౌండరీ బాదడంతో తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది. లీగ్ దశ సూపర్ 4లో అలవోకగా నెగ్గిన టీమిండియాకు ఫైనల్లో పాకిస్థాన్ నుంచి గట్టిపోటీ ఎదురైంది. ఛేదనలో టోర్నీ ఆసాంతం అదరగొట్టిన అభిషేక్ శర్మ(5) ఫైనల్లో ఉసూరుమనిపించాడు. పెద్ద షాట్లతో విరుచుకుపడాలనుకున్న అభిని పాక్ పేసర్ ఫహీం స్లో డెలివరీతో బోల్తాకొట్టించాడు. ఆ కాసేపటకే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(1) లాంగాఫ్‌లో షాట్‌కు యత్నించి సల్మాన్ అఘా చేతికి దొరికాడు. దాంతో..2.3 ఓవర్లలో 10 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. గిల్(5 నాటౌట్) సైతం ఫహీం ఓవర్లోనే రవుఫ్ చేతికి దొరికాడు.. అయినా సరే తిలక్ వర్మ (1నాటౌట్) ఒత్తిడిలోననూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సంజూ శాంసన్(24) ఔటయ్యాడు. అబ్రార్ ఓవర్లో బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా సంజూ ఆడిన బంతిని ఫఖర్ చక్కగా అందుకున్నాడు. దాంతో.. 57 పరుగుల విలువైన భాగస్వామ్యానికి తెరపడింది.

# సెలబ్రిటీలకు షాక్ ఇవ్వబోతున్న ఈడీ





ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలువురు క్రీడాకారులతో పాటు నటీనటులకు చెందిన రూ.కోట్ల విలువ చేసే ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్ కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర ఏజెన్సీ ఈ చర్యలు తీసుకోబోతున్నది. ఆ కంపెనీ నుంచి వచ్చిన డబ్బులను చాలామంది సెలబ్రిటీలు ఉపయోగిస్తున్నట్లుగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని ఈడీ అధికారులు పేర్కొన్నారు. చట్టం ప్రకారం.. అటాచ్ చేయబడే ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లోనూ అనేక ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించడాన్ని చట్టం దృష్టిలో 'క్రిమినల్ ఇన్‌కం' ఈడీ పరిగణిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీల నుంచి వచ్చిన ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించి అనేక మంది సెలబ్రిటీలు ఆస్తులను కొనుగోలు చేస్తున్నారని ఏజెన్సీ దర్యాప్తులో తేలింది. ఈడీ నిఘాలో ఉన్న ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లో ముఖ్యంగా యూఏఈలో స్థిరచరాస్తులు ఉన్నాయి. ప్రస్తుతం సెంట్రల్ ఏజెన్సీ ప్రస్తుతం ఆస్తులను పరిశీలిస్తుండగా.. త్వరలోనే తాత్కాలిక అటాచ్‌మెంట్ కోసం ఉత్తర్వులు జారీ చేయనున్నారు. అవసరమైన ఆమోదం కోసం ఈ ఆర్డర్ పీఎంఎల్‌ఏ అథారిటీకి పంపనున్నారు. ఆమోదం లభిస్తే ప్రత్యేక కోర్టులో ఈడీ చార్జిషీట్ దాఖలు చేయనున్నది. ఆయా ఆస్తులను శాశ్వతంగా జప్తు చేయనున్నారు. అయితే, గత కొద్దిరోజులుగా ఈడీ పలువురు ప్రముఖ క్రికెటర్లతో పాటు సినీ నటులను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈడీ జాబితాలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఉతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్, తృణమూల్ కాంగ్రెస్ (%వీజ%) మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా పేర్లు సైతం ఉన్నారు. అదే సమయంలో పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం ఈడీ రాడార్‌లో ఉన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో వారిని కూడా ఈడీ ప్రశ్నించింది. పీఎంఎల్‌ఏ సెక్షన్ 50 కింద ఏజెన్సీ ప్రశ్నిస్తోంది. బ్యాంకు ఖాతాలు, లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా ఈడీ పరిశీలిస్తున్నది. ఈడీ ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీని ఎలా సంప్రదించారు? ఏ ఛానెల్ ద్వారా (హవాలా/బ్యాంకింగ్) చెల్లింపు జరిగింది? భారతదేశంలో లేదా విదేశాల్లో చెల్లింపులు జరిగాయా? ఆర్థిక లావాదేవీ సమయంలో భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని తెలుసా? అని ఈడీ ఆయా సెలబ్రెటిలను ప్రశ్నించింది. ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం ఉపయోగించే ప్లాట్‌ఫారమ్‌లు, కంపెనీల నుంచి పొందిన ఎండార్స్‌మెంట్ ఫీజుల ద్వారా సంపాదించిన ఏదైనా ఆస్తి నేరం మార్గంలో వచ్చిన ఆదాయమేనని ఈడీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏజెన్సీ ఆయా ఆస్తులను స్వాధీనం చేసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోనున్నది. బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా సైతం భారత్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఈడీ ఆమెకు సైతం సమన్లు జారీ చేసింది. ఊర్వశి విదేశీ పర్యటనలో ఉన్నందున ఈడీ విచారణకు హాజరు కాలేదు. అదే సమయంలో పలువురు ఆటగాళ్లతో పాటు నటీనటులు వాంగ్మూలం ఇవ్వలేదు. భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ నియంత్రణలో ఉంది. ద్వీప దేశమైన కురాకోలో నమోదైన కంపెనీ. వెబ్‌సైట్, మొబైల్ యాప్ దాదాపు 70 భాషల్లో అందుబాటులో ఉంది. రూ.వేల కోట్ల విలువైన బెట్టింగ్ జరిగే ఈ ప్లాట్‌ఫారమ్‌పై ఇప్పటి వరకు ఈడీ నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ, ఇటీవల భారత ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ ఒక చట్టాన్ని చేసింది. ఓ అంచనా ప్రకారం.. నిషేధానికి ముందు భారతదేశంలో దాదాపు 22 కోట్ల మంది వినియోగదారులు వివిధ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారు. ఇందులో యాక్టివ్‌గా ఉండేవారని సమాచారం.

# మీరు జీఎస్టీ రేటు తగ్గింపు వల్ల ప్రయోజనం పొందుతున్నారా




ఇటీవల ప్రభుత్వం వస్తువులు, సేవల పన్ను రేట్లను తగ్గించింది. దీని వలన టీవీలు, ఎయిర్ కండిషనర్లు, కార్లు వంటి ప్రధాన వస్తువులు తక్కువ ధరకు లభిస్తాయి. ముఖ్యంగా దీపావళి వంటి పండుగల సమయంలో ఈ డిస్కౌంట్లు అందరికీ శుభవార్తగా చెప్పొచ్చు.ని సరళీకృతం చేయడంతో పాటు సులభంగా ఖర్చు చేయడాన్ని ప్రోత్సహించడానికి, ఆర్థిక వ్యవస్థను పెంచడానికి ప్రభుత్వం వడ్డీ రేట్లను కూడా తగ్గించింది. కానీ ప్రశ్న ఏమిటంటే. ఈ తగ్గింపుల నుండి సాధారణ కొనుగోలుదారులు నిజంగా ప్రయోజనం పొందుతున్నారా ఇప్రమాదాలు ఉండవు.. ఎయిర్ బ్యాగ్ వ్యవస్థ.. కొత్త టెక్నాలజీ.భారీగా తగ్గిన టీవీఎస్ బైక్, స్కూటర్ల ధరలుఅక్కడ అక్టోబర్ 6 వరకు పాఠశాలలకు సెలవులు!నేటి నుండి వరుసగా 10 రోజులు బ్యాంకులు బంద్.. ఎందుకో తెలుసా..? 2.0లో ఏ మార్పులు వచ్చాయి?సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చేలా జీఎస్టీ రేట్లను మూడు సాధారణ శ్లాబ్‌లుగా సవరించారు. 5%, 18%, 40%. పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడం, వినియోగదారులకు ఉపశమనం కల్పించడం దీని లక్ష్యం. ముఖ్యంగా మందులు, పాలు వంటి ముఖ్యమైన వస్తువులపై పన్నులు తగ్గింపు ఉన్నాయి. అదేవిధంగా ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్లు, కార్లు వంటి ఖరీదైన వస్తువులపై కూడా పన్నులు తగ్గించారు. ఉదాహరణకు చిన్న కార్లు రూ.40,000 నుండి రూ.75,000 వరకు చౌకగా మారాయి. ద్విచక్ర వాహనాలపై పన్ను తగ్గింపు వాటి ధరలను రూ.7,000 నుండి రూ.18,800 వరకు తగ్గించింది. తగ్గింపు తర్వాత ధరలు తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ, రిటైలర్లు, (బ్రాండ్లు గరిష్ట రిటైల్ ధర) పెంచడం ద్వారా దీనిని దాచడానికి ప్రయత్నిస్తారు. ఉదాహరణకు ఎయిర్ కండిషనర్ అమ్మకపు ధర తగ్గుతుంది. కానీ దాని పెరుగుతుంది. ఇది దుకాణదారులు పెద్ద తగ్గింపును అందిస్తున్నట్లు కనిపించడానికి సహాయపడుతుంది. అయితే కస్టమర్‌కు వాస్తవ పొదుపు తక్కువగా ఉంటుంది. 2018-19లో జీఎస్టీ తగ్గింపు నుండి వాస్తవానికి 20% కొనుగోలుదారులు మాత్రమే ప్రయోజనం పొందారని ఒక సర్వే వెల్లడించి ంది. మిగిలిన వారు పొదుపులను బ్రాండ్లు లేదా దుకాణదారులు ఉంచుకున్నారని భావించారు. పండుగల సమయంలో జాగ్రత్త అవసరం: జీఎస్టీ తగ్గింపు షాపింగ్ ఉత్సాహాన్ని పెంచుతు ంది. పండుగ డిస్కౌంట్లు, ఆఫర్లు కూడా చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. అయితే ఈ సమయంలో షాపింగ్ చేయడానికి తొందరపడ టం మంచిది కాదు. మీ ఆదాయం గణనీయం గా పెరగలేదు కాబట్టి, క్రెడిట్ కార్డులు లేదా ఎక్కువగా ఆధారపడటం తరువాత ఆర్థిక భారంగా మారవచ్చు. ధరలు తక్కువగా కనిపిస్తున్నాయని ఎక్కువ ఖర్చు చేయవద్దు. జీఎస్టీ తగ్గింపులో ప్రయోజనం ఉంది. కానీ జాగ్రత్తగా ఉండటం ముఖ్యం.తగ్గింపు తర్వాత వస్తువులు చౌకగా మారాయి. కానీ మీరు జాగ్రత్తగా షాపింగ్ చేయాలి. దుకాణదారుల ధరల మార్పులు, మార్కెటింగ్ వ్యూహాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. షాపింగ్ చేసే ముందు ధరలను సరిపోల్చండి. మీకు అవసరమైనంత మాత్రమే ఖర్చు చేయండి. సెలవుల ఆనందం తరువాత అప్పుల భారంగా మారకుండా ఉండటానికి క్రెడిట్ లేదా తెలివిగా ఉపయోగించండి.

# ఈ ఆదాయానికి ప్రత్యేక పన్ను మినహాయింపు లేదు.




సెక్షన్ 87%ూా% కింద ప్రత్యేక పన్ను రాయితీ స్వల్పకాలిక మూలధన లాభాలకు వర్తించదని ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది. ఇందులో షేర్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం కూడా ఉంటుంది. ఈ రాయితీని క్లెయిమ్ చేసిన పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న పన్నును చెల్లించడానికి డిసెంబర్ 31, 2025 వరకు గడువు పొడిగించారు. అయితే బకాయి ఉన్న పన్నుపై వడ్డీని మాఫీ చేస్తారు.ఈ విషయంపై ఆ శాఖ ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ "ప్రత్యేక పన్ను రేటుకు లోబడి ఉన్న ఆదాయం" కోసం సెక్షన్ 87%ూా% కింద అనేక మంది పన్ను చెల్లింపుదారులు పన్ను రాయితీని క్లెయిమ్ చేశారని పేర్కొంది. ఈ క్లెయిమ్‌లలో కొన్నింటిని మొదట ఆమోదించినప్పటికీ, నిబంధనల ప్రకారం రాయితీ అనుమతించలేమని ఆ శాఖ తరువాత దానిని రద్దు చేసింది. దీని ఫలితంగా ఆ పన్ను చెల్లింపుదారులకు అదనపు పన్ను బాధ్యత ఏర్పడింది. బకాయి ఉన్న పన్నును చెల్లించమని వారికి నోటీసులు జారీ సంబంధిత పన్ను చెల్లింపుదారులు డిసెంబర్ 31, 2025 నాటికి తమ బకాయి ఉన్న పన్నును చెల్లిస్తే, చెల్లించాల్సిన వడ్డీని మాఫీ చేస్తామని సర్క్యులర్ పేర్కొంది. మినహాయింపు తప్పుగా మంజూరు చేసి ఆ తర్వాత పన్ను బాధ్యతను తిరిగి అంచనా వేసిన సందర్భాలలో మాత్రమే ఈ ఏమిటి?నిబంధనల ప్రకారం, పాత పన్ను విధానంలో రూ.5 లక్షల వరకు, కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి సెక్షన్ 87%ూా% కింద రాయితీ లభిస్తుంది. దీని వలన పన్ను బాధ్యత జీరో అవుతుంది. అయితే జూలై 2024 నుండి కొత్త విధానంలో మొత్తం ఆదాయం రూ.7 లక్షల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, 'ప్రత్యేక పన్ను రేటుకు లోబడి ఆదాయం'పై రాయితీని మంజూరు చేయడానికి శాఖ నిరాకరించింది. 'ప్రత్యేక పన్ను రేటుకు లోబడి ఆదాయం'లో షేర్ల అమ్మకం, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల వంటి స్వల్పకాలిక మూలధన లాభాలు ఉంటాయి. కేసు హైకోర్టుకు చేరింది. ఈ అంశాన్ని అనేక మంది పన్ను చెల్లింపుదారులు బాంబే హైకోర్టులో సవాలు చేశారు. డిసెంబర్ 2024లో ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని కోర్టు ఆ శాఖను ఆదేశించింది. తదనంతరం జనవరి 15, 2025 మధ్య తమ రిటర్న్‌లను సవరించుకోవడానికి పన్ను చెల్లింపుదారులకు అవకాశం ఇచ్చింది. చాలా మంది పన్ను చెల్లింపుదారులు రాయితీ కోసం ఆశతో అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను దాఖలు చేశారు. కానీ వారికి ఎటువంటి ఉపశమనం లభించలేదు. ఫిబ్రవరి 2025లో చాలా మందికి బకాయి ఉన్న పన్ను చెల్లించాలని డిమాండ్ చేస్తూ నోటీసులు అందాయి.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




## ఓజీ సినిమాలో రాంచరణ్ ఫోటో మిస్టరీ.



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. సెప్టెంబర్ 25న విడుదలైన ఈ చిత్రం కేవలం మూడు రోజుల్లోనే వరల్డ్ వైడ్‌గా రూ. 125 కోట్ల షేర్ సాధించింది. డైరెక్టర్ సుజీత్ తెరకెక్కించిన ఈ యాక్షన్ ప్యాక్డ్ మూవీ, సాహో తో కనెక్ట్ అవుతూ ఒక కొత్త సినిమాటిక్ యూనివర్స్‌ని క్రియేట్ చేస్తోంది. సినిమా చివర్లో ఓజీ 2 అనౌన్స్ చేయడం అభిమానుల్లో ఉత్సుకత రేపింది. రెండో భాగంలో ఓజీ జపాన్‌లో చేసిన మిషన్, అక్కడ గ్యాంగ్‌ను ఎలా అంతం చేశాడనే కథ ఉంటుందని టాక్. అంతేకాదు, సుభాష్ చంద్రబోస్ కథను కూడా ఈ ప్లాట్‌లో ఇన్వాల్వ్ చేసే ప్రయత్నం జరుగుతోందని ఇండస్ట్రీలో చర్చ నడుస్తుంది.సినిమాలో ఓజీ తల్లిదండ్రుల ఫోటోను చూపించారు. ఆ ఫోటోలో పవన్ కళ్యాణ్ పక్కన కనిపించిన వ్యక్తి రాంచరణ్ లాగే ఉన్నారని ఫ్యాన్స్ భావించారు. దీంతో "చరణ్ నిజంగానే సినిమాలో ఉన్నారా?" అనే చర్చ మొదలైంది. దీనిపై డైరెక్టర్ సుజీత్ క్లారిటీ ఇస్తూ.. "ఆ ఫోటోలో రాంచరణ్ కాదు, అది కూడా పవన్ కళ్యాణ్ గారే. ఆయనకి కొత్త లుక్ తీసుకురావాలనే ఉద్దేశంతో ఆ డిజైన్ చేశాం. మెగా ఫ్యామిలీలో పోలికలు సహజం. కళ్ళలో పవర్ ఫుల్ లుక్ ఉండటం వల్లే చరణ్ లాగా అనిపించింది అని వెల్లడించారు. సుజీత్ వివరణ ఇచ్చినా, అభిమానులు మాత్రం ఉద్దేశపూర్వకంగానే రాంచరణ్ లుక్ వాడారని ఫిక్స్ అయ్యారు. ఎందుకంటే, ఇంత స్పష్టమైన పోలిక యాదృచ్ఛికం కాదని వారు అంటున్నారు. ఇకపోతే, సుజీత్ రాంచరణ్ కాంబినేషన్ సినిమా సాహో తర్వాతే రావాల్సింది. కానీ కోవిడ్ కారణంగా ఆ ప్రాజెక్ట్ వాయిదా పడింది. ప్రస్తుతం ఓజీ విజయంతో మళ్లీ ఆ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. ఇక ఓజీ విషయానికి వస్తే ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించగా, ప్రకాష్ రాజ్, శ్రీయా రెడ్డి, అర్జున్ దాస్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రల్లో మెరిశారు. బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ విలన్‌గా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## ప్రేమ, జీవితం గురించి ఆలోచింపజేసే వ్యాఖ్యలు చేసిన సమంత



టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది.నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది.కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.

## క్యూట్ క్యూట్ రీతూ వర్మ




తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు.తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు.తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు.కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది.కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది.2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది.ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది.ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది.ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.


## నేచురల్ లుక్‌లో కట్టిపడేస్తున్న డింపుల్ హయాతి కుర్రాళ్లు ఫిదా



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది.అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది.డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది.డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది.ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి.


## తెలుగోళ్ల ఆగ్రహం ట్రెండ్‌లో 'బాయ్‌కాట్ కాంతార చాప్టర్ 1'






కర్ణాటకలో గత కొంతకాలంగా ఇతర భాషా సినిమాల విషయంలో కన్నడ భాషా ఉద్యమం పేరుతో చేస్తున్న రాద్ధాంతం ఇప్పుడు అటు తిరిగి ఇటు తిరిగి వాళ్లకే తగిలింది. ముఖ్యంగా తెలుగు సినిమాలకు అక్కడ వరుస అడ్డంకులు ఎదురవుతుండటంతో, తెలుగు ప్రేక్షకుల్లో ఆగ్రహం ఉధృతమవుతోంది. తెలుగు సహా, ఇతర ఏ బాషాల నుంచి సినిమా వచ్చినా క్ననడలో పేరు లేదంటూ కొంతమంది అందోళ న కారులు థియేటర్ల వద్ద నిరసనలకు దిగుతున్నారు. సంబంధిత పోస్టర్లుకు పెయింట్ పూయడం లేకుంటే పూర్తిగా చించి వేయడం చేస్తూ నానా యాగీ చేసి సినిమా కలెక్షన్ల విషయంలో తీవ్ర సమస్యలు వచ్చేలా చేస్తున్నారు. రీసెంట్‌గా పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు, ఓజీ సినిమాల విషయంలోనూ కన్నడ నాట నుంచి ఇలాంటి వ్యతిరేఖతే ఎదురైంది. ఓజీ పోస్టర్లు, బ్యానర్లు తగులబెట్టారు. ఈ విషయం కాస్త తెలుగు ప్రేక్షకులను తీవ్రంగా ముఖ్యంగా పవన్ ఫ్యాన్స్‌ను తీవ్రంగా నొప్పించింది. దీంతో తెలుగు నెటిజన్లు సైతం యాక్టీవ్ అయి ఒక తాటిపైకి వచ్చి మనం కూడా కన్నడ సినిమాలను ఇలానే అడ్డకోవాలి, ఇక్కడికి ప్రమోషన్లకు వస్తే తెలుగులోనే మాట్లాడాలంటూ నినాదం తీసుకున్నారు. మరుక్షణమే ఆచరణలో పెట్టి "మన సినిమాలను కర్ణాటకలో అడ్డుకుంటే, మనం వారి సినిమాలను ఎందుకు ప్రోత్సహించాలి?". అంటూ హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో వేగంగా ట్రెండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సరిగ్గా మరో రెండు రోజుల్లో రిషబ్ శెట్టి నటించిన 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా ఇప్పుడు ఈ చిత్రాన్ని తెలుగు వారు అంతా బాయ్‌కాట్ చేయాలని సోషల్ మీడియాలో భారీ ఎత్తున పిలుపును ఇస్తున్నారు. దానికి తోడు తాజాగా ఆదివారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దాదాపు రిషబ్ భార్య ప్రగతి , కథానాయిక రుక్మిణీ సహా అంతా తెలుగులో మాట్లాడినా హీరో మాత్రం కన్నడలో మాట్లాడం ప్రస్తుతం సమస్యకు అగ్గి రాజేసినట్లైంది. దీంతో నెటిజన్లు ఓ రేంజ్‌లో రిషబ్‌ను, కన్నడ సినిమాలను ట్రోల్ చేస్తున్నారు.మాకూ టైమ్ వచ్చింది, మన సత్తా చూపిద్దాం. కాంతారను బాయ్‌కాట్ చేయడం ద్వారా టాలీవుడ్ ఐకమత్యం చూపించాలి అంటూ పిలుపునిస్తున్నారు.

## టీమిండియాకి చిరంజీవి, పవన్ కళ్యాణ్ ప్రత్యేక శుభాకాంక్షలు



ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం పై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం" అని తెలిపారు.టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు. ఇది మన భారతదేశానికి ముందస్తు దసరా కనుక. దీన్ని దేశమంతా సెలబ్రేట్ చేసుకుంటుంది అని పవన్ కళ్యాణ్ పోస్ట్ చేయగా, ఇది కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తమిళ, మలయాళ సినీ తారలు కూడా భారత జట్టును అభినందించారు. మలయాళ సూపర్ స్టార్లు మమ్ముట్టి, మోహన్ లాల్, తదితరులు భారత జట్టు విజయాన్ని మెచ్చుకున్నారు. మమ్ముట్టి మాట్లాడుతూ, "టీమిండియా కేవలం ఆసియా కప్ గెలవడమే కాకుండా, చూపించింది. ఇది వారి అసాధారణ సామర్థ్యాన్ని నిరూపిస్తుంది" అని పేర్కొన్నారు.యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కూడా తన ఆనందాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు. ఈ విజయం భారత క్రికెట్‌కి గర్వకారణం. తిలక్ వర్మ మంచి ఆటగాడు, అతని ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది అంటూ అభినందనలు తెలిపారు


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com